THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — 102044 — సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd No H 92

సంపుటి: 19 సంచిక: 35 ** హైదరాబాద్, సోమవారం 7-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నాగరహస్య ఉద్యమ కారులతో ప్రధాని సమావేశం

గౌహతి, ఫిబ్రవరి 6

నాగరహస్య ఉద్యమ నాయకుల ప్రతినిధివర్గాన్ని తాము త్వరలో కలుసుకోతున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు తెలిపారు.

ఢిల్లీకి బయలుదేరేముందు లోక్జార్ విమానాశ్రయములో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సమావేశానికై తారీఖు నేడే నిర్ణయించవలసినదనీ తాము ఢిల్లీ వెళ్ళిన తర్వాత ఆ తేదీని ధృవపరచగలమన్నారు.

పంచదారపై కంట్రోలు తొలగింపు ఇప్పట్లో సాధ్యంకాదు

కేంద్రఆహారమంత్రి శ్రీసుబ్రహ్మణ్యంస్పష్టీకరణ

బొంబాయి, ఫిబ్రవరి 6

పంచదార పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా దీనిపై కంట్రోలును ఎత్తివేయడం జరుగలేదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడ తెలిపారు.

ప్రస్తుత పరిస్థితిలో పంచదారపై కంట్రోలు తొలగించడం ప్రమాదకరం అని దేశంలో పెక్కుచోట్ల ఈయేడు కాటక పరిస్థితులు కలవని సుబ్రహ్మణ్యం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వివరించారు. ఒకవేళ ఈ సంవత్సరం పంచదారపై కంట్రోలును ఎత్తివేస్తే వచ్చే సంవత్సరం తగినంతగా పంచదార నిల్వలు ఉండక ఇబ్బందులు ఏర్పడవచ్చని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదన్నారు వీరు. క్యూబాలో పంచదార ఉత్పత్తి తగ్గిపోయినందున ప్రపంచ మార్కెట్లలో ఏర్పడిన అలోటును భర్తీచేయడానికి భారత ప్రభుత్వం ఎదురుప్రయత్నించరాదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర ఆహార మంత్రి పంచదార ధరల విషయం మన ఎగుమతులకు అడ్డువస్తున్నదని అయినా ఎగుమతి అవకాశాల పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నించగలదని తెలిపారు.

అతి నాగరిక దేశం ఇండియా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

భారత దేశాన్ని ప్రపంచంలోని అతి నాగరిక దేశంగా కొరియా స్త్రీలు భావిస్తున్నారని దీనికి కారణం ఇండియా మహిళను ప్రధానిగా కల్గిఉండటమేనని దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి పెక్ టల్ అన్ పైట్ కాంగ్‌హీలీ ఇక్కడ తెలిపారు. శ్రీమతి ఇందిరాగాంధి భారత ప్రధాని కావడాన్ని తమ దేశం అత్యంత ఉత్సాహంతో ఆహ్వానిస్తున్నదన్నారు.

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా స్థానే క్రొత్తనాయకుని ఎన్నిక

ఫిబ్రవరి 15 న రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

జైపూర్, ఫిబ్రవరి 6

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిత్వ బాధ్యతలను స్వీకరించబోయే రాజస్థాన్ ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా స్థానే క్రొత్తనాయకుని ఎన్నుకొనుటకు రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 15 వ తేదీన సమావేశం కాబోతున్నది.

రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ప్రభుత్వహాస్టల్‌లో ఫిబ్రవరి 15 వ తేదీసాయంత్రం జరుగుతుంది.

....

విదేశాలకు ప్రాథమికోపాధ్యాయులు

నాగపూర్, ఫిబ్రవరి 6

ఉన్నత విద్యాభ్యాసానికి గాను ప్రాథమికోపాధ్యాయులను విదేశాలకు పంపేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖవారు ఒక పథకాన్ని తయారు చేస్తున్నారు. విదేశాలలో వీరికయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

(యు. పి. ఎస్)

మార్చి 1 నుండి మహారాష్ట్ర ప్రధాన నగరాలలో రేషనింగ్ అమలు

బొంబాయి, ఫిబ్రవరి 6

మహారాష్ట్రలోని కార్పొరేషన్ పట్టణాలగు నాగపూర్, పూనా, షోలాపూర్, గ్రేటరు బొంబాయిలలో మార్చి మొదటి తేదీనుండి చట్టబద్ధమయిన రేషనింగు ప్రవేశపెట్టబడుతుంది.

ఈ పథకాన్ని నేడు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మహారాష్ట్ర ముఖ్యమంత్రి వి. పి. నాయక్ ప్రతినిధులకు తెలిపారు కేంద్రఆహారమంత్రితో రాష్ట్రమంత్రులు సంప్రదించిన మీదట ఈ తేదీ నిర్ణయించబడింది.

జనవరినెలకన్నా మరో 25 వేల టన్నుల గోధుమను మహారాష్ట్రకు ఈనెలలో కేంద్రప్రభుత్వము అదనంగా కేటాయించగలదు. నేడు కేంద్రఆహారమంత్రి సమక్షంలో మహారాష్ట్రలో ఆహార పరిస్థితి సమీక్షింపబడింది-ఈనెల మహారాష్ట్రకు కేంద్రం 1.75లక్షల టన్నుల గోధుమను ఇస్తుంది-మార్చి నెలలో ఇదేమొత్తం గోధుమకాక 25 వేల టన్నుల మిలోను గూడా కేంద్రం మహారాష్ట్రకు ఇవ్వగలదు. జనవరిలో మహారాష్ట్రకు 1.5 లక్షల గోధుమ సంఘరా చేయబడినది-

ఫిబ్రవరి మార్చి నెలలకు పైగోధుమ మిలోకాక మహారాష్ట్రకుమధ్యప్రదేశ్ నుండి నెలకు 50 వేల టన్నుల జొన్నలు లభిస్తాయి- కేంద్ర ఆహారమంత్రి మహారాష్ట్ర కాటకనివారణ కార్యక్రమాన్ని గూడా చర్చించారు, కాటక ప్రాంతాలలో కూలీలకు డబ్బు రూపములో కాక ధాన్యరూపంలో కూలీ ఇవ్వాలని వారికి రేషన్ కార్డుల ఇవ్వాలని నిర్ణయమైంది. కాటక నివారణ పనులు చేయించే స్థలాలలో సరసరలదుకాణాలు తెరవబడుతవి. కార్మిక కుటుంబాలకు పనులు చేయించే స్థలాలలో ఉచితంగా పాలపొడి సంఘరా చేయబడుతుంది-

కేరళ గవర్నర్ ప్రమాణ స్వీకారం

తిరువేంద్రం, ఫిబ్రవరి 6

కేరళ గవర్నర్‌గా నియమితులైన శ్రీ భగవాన్ సహాయ్ సాహెనేటిసాయంత్రం 6-30 గంటలకు పదవీ ప్రమాణ స్వీకారము చేశారు.

కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి యస్. యస్. మీనన్ ప్రభుత్వ సెక్రెటేరియెటులోని దర్బార్ హాలులో శ్రీ సాహేచే ప్రమాణస్వీకారము చేయించారు వాల్లు నిముషాలలో పూర్తి అయినఈకార్యక్రమాన్ని సోనియటులో భారత రాయబారిగా పనిచేసిన కె. పి. యస్. మీనన్ తిరువేంద్రమ్ మేయర్ యస్. సత్యకామ నాయర్ రెవరెండు జెనెడిక్టుగిగారియోస్ ప్రభుత్వ అధికారులు వీక్షించారు- చీఫ్ సెక్రెటరీ యస్. యం. పట్నాయక్ సాహెను గవర్నరుగా నియమిస్తూ రాష్ట్రపతి జారీచేసినఉత్తర్వును చదివి వినిపించారు.

హోనోలూలూకు ప్రసిడెంట్ జాన్సన్ రాక

దక్షిణ వియత్నాం యు. ఎస్. అధికారులతో సంప్రదించడానికి

హోనోలూలూ, ఫిబ్రవరి 6

దక్షిణ వియత్నాం వాయకులు ప్రధాన యు. ఎస్. సైనిక మరియు దౌత్యఅధికారులతో సంప్రదించడానికి నేడు ప్రసిడెంట్ జాన్సన్ ఇక్కడికి వచ్చారు. వాషింగ్టన్ నుండి పదిన్నర గంటలు నేరుగా ప్రయాణము చేసి యు. ఎస్. అధ్యక్షుని నీలి మరియు వెండి రంగు విమానం హోనోలూలూ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చేరింది. ఈ విమానాశ్రయంలో దాదాపు 8 వేల మంది వీరికి స్వాగతం చెప్పారు. వీరిలో కొందరు విద్యార్థులు యుద్ధవిరోధ నినాదాలు వ్రాసిన అట్టలను ధరించి ఉన్నారు. ఆఅట్టలపై హంతకులు వెళ్ళిపోవాలి? ఎవరు గోరేరు ప్రశ్నలు కూడా అవే కరకరకాల నినాదాలు వ్రాసి వున్నాయి.

....—

ప్రొఫెసర్ ఎ. చంద్రహాసన్ సెంట్రల్ హిందీ డైరెక్టరేటు డైరెక్టరుగా నియామకం

ఎర్నాకులం, ఫిబ్రవరి 6

కేరళ విశ్వవిద్యాలయ హిందీశాఖ అధిపతి ప్రొఫెసర్ ఎ. చంద్రహాసన్ న్యూఢిల్లీ సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ డైరెక్టర్‌గా నియమితులయినారు.

హిందీ శిక్షా సమితి హిందీ సలహాకార్ సమితి మొదలగు కేంద్ర ప్రభుత్వపు పెక్కు కమిటీలలో ప్రొఫెసర్ చంద్రహాసన్ సభ్యుడు

అణుశక్తి 1966 నాటికి 1000 మెగావాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

భారత అణుశక్తి కమిషన్ 1966 నాటికి 1000 మెగావాట్ల అణుశక్తి ఉత్పత్తి చేయగలదని ఆశిస్తున్నదని ఆ కమిషన్ అధ్యక్షుడు డా. హోమీ భాభా ఇక్కడ తెలిపారు.

ప్రస్తుతం 400 మెగావాట్ల అణుశక్తి ఉత్పత్తి జరుగుతున్నదని ఆయన తెలిపారు.

భారత రైల్వేలలో స్వయం సమృద్ధిసాధన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6

భారత రైల్వేలలో స్వయం సమృద్ధి సాధించేందుకు అనుసరిస్తున్న కృషిలో భాగంగా, యిప్పుడు రైల్వేలు ఏవి సాధన సామగ్రులనువిదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోందో భారతీయోత్పత్తి దారులకు తెలియజెప్పేందుకూ, విదేశమారక ద్రవ్యాన్ని ఆదా చేయడంలో వారిసహాయం స్వీకరించేందుకుగాను దిగుమతయిన రైల్వేసాధన సామగ్రుల ప్రదర్శనశాలలను న్యూఢిల్లీ కలకత్తా, బొంబాయిలలో యేర్పాటు చేస్తున్నారు.

న్యూఢిల్లీలో మధుర రోడ్డులోని ప్రదర్శన మైదానంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలకు రైల్వేమంత్రి, శ్రీ యస్. కె. పాటిల్ యీనెల 7వతేదీన ప్రారంభోత్సవం జరుపుతారు. కలకత్తాలో కూడా అదేరోజున యిట్టి ప్రదర్శనశాలను ప్రారంభిస్తున్నారు. బొంబాయిలో ప్రదర్శనశాలను త్వరలోనే ప్రారంభించనున్నారు.

ఇంతవరకూ విదేశాలనుంచి దిగుమతి అవుతూ భారతదేశంలో ఉత్పత్తి కాకుండా వున్న రైల్వేసాధన సామగ్రులను దేశంలోనే ఉత్పత్తి చేయించడంలో తగు ప్రోత్సాహమూ, సలహా సహాయాలు అందజేసేందుకు 1957 నుంచి రైల్వేబోర్డులో ఒక ప్రత్యేక అభివృద్ధి విభాగం పనిచేస్తోంది.

దేశంలో రవాణా అవసరాలు నానాటికీ హెచ్చుతున్నందున అవిరి రైలింజన్లకు బదులు డీసెల్ రైలింజనులను ప్రవేశపెట్టేందుకూ, ఎలక్ట్రిక్ రైలు బండ్లను మరింత హెచ్చుగా నడిపేందుకూ చర్యలు తీసుకోబడుతున్నాయి భారతరైల్వేల కవసరమయిన డీసెల్ రైలింజనులను తయారు చేసేందుకు వారణాసిలో డీసెల్ రైలింజనుల కర్మాగారం నెలకొల్పబడింది. చిత్తరంజన్ రైలింజనుల కర్మాగారంలో ఎలక్ట్రిక్ రైలింజనులు తయారవుతున్నాయి.

నిరబంధ ప్రాథమిక విద్యా పథకం

22 ప్రాంతాలకు వర్తింపచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, ఫిబ్రవరి 6

1966 విద్యా సంవత్సరం నుండి ఈక్రింద 22 ప్రాంతాలలో నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాని ప్రవేశపెట్టుటకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

కాళ్ళకేరు తూర్పుగోదావరిజిల్లా దర్శివగర్ హైదరాబాద్ జిల్లా వికారాబాద్ కృష్ణాజిల్లా బోడూరు కడప, మంథనికరీంనగర్ జిల్లానందికొట్కూరు కర్నూలు జిల్లా శాగ్రేట్టిగర్ చిత్తూరు జిల్లా గూడూరు వరంగలు జిల్లా బాంపాడ నిజామాబాద్ జిల్లా కాశీవాడ తూర్పుగోదావరిజిల్లా కుడావు అనంతపురం జిల్లా కొయ్యలగూడెం పశ్చిమ గోదావరిజిల్లా పటన్‌చెర్వు మెదక్ జిల్లా కల్యాణదుర్గం అనంతపురంజిల్లా పటూరునాగారం వరంగల్ జిల్లా కుర్‌పామ్ శ్రీకాకుళం జిల్లా మెళ్ళోహమన్‌పురం శ్రీకాకుళంజిల్లా సామర్లకోట తూర్పుగోదావరిజిల్లా పాల్వంచగర్ మహబూబు నగర్ జిల్లా చీపురుపల్లి శ్రీకాకుళం జిల్లా నల్గొండ పట్టణం భువనగిరి నల్గొండ జిల్లా.

కేరళ ప్రజలకు సాయశక్తులా సేవ చేస్తాను

క్రొత్త కేరళ గవర్నర్ సాహెప్రకటన

తిరువేంద్రం, ఫిబ్రవరి 6

కేరళ గవర్నర్ భగవాన్ సాహెతమ పదవీకాలంలో కేరళ రాష్ట్రం మరియు ప్రజలకు సాయశక్తులా సేవ చేయగలనని ప్రకటించారు

కేరళ ప్రజలు ఆకలిగొని ఉన్నారు కోపంగా ఉన్నారని ఒక పత్రికా విలేఖరి అనగా ఆ రెంటిని కుదురుస్తాను అని అన్నారు శ్రీ సాహె. నియంత్రణలోనేసర తగ్గింపు భర్తీ చేయబడుతుందో లేదో తాము అప్పుడే చెప్పలేమన్నారు.

లారీ బోల్తాపడి 12 మంది మృతి

హజారీబాగ్, ఫిబ్రవరి 6

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మించే స్థలంమారాఫారికి ఒకలారీలో కార్మికులను తీసుకొనివెళ్ళుతుండగా నిన్న అది ప్రమాదానికి గురై ఎనిమిది మంది వెంటనే చనిపోయారు మరో నల్గురు అస్పత్రిలో తీసుకొని వెళ్లుతుండగా అసువులు బాశారు. ఇంకొక 14 మందికి గాయాలు తగలాయి వీరిలో 9 మంది స్థితి ఆందోళనకరంగా ఉన్నది.

సిక్కిం సౌహార్ద ప్రతినిధి వర్గం రాక

హైదరాబాదు, ఫిబ్రవరి 6

ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం రైలులో మూడు రోజుల సందర్శన నిమిత్తము ఇరవై మంది సభ్యులున్న ఒక సౌహార్ద ప్రతినిధివర్గం సిక్కిం నుండి హైదరాబాదుకువస్తుంది సిక్కిం ప్రతినిధివర్గసభ్యులు ఫిబ్రవరి 10వ హైదరాబాదు నుండి కలకత్తాకుతిరుగుదేరుతారు. నగరంలోని ప్రధాన స్థానాలతోపాటు ఫిబ్రవరి 9వ తేదీ బాగార్జునసాగరును సందర్శిస్తారు.

జర్మనీకి కూడా తాష్కెంట్ సిద్ధాంతం అనుసరణీయమే

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అభిప్రాయం

బెర్లిన్, ఫిబ్రవరి

తాష్కెంట్ ఒప్పందం శాంతిస్థాపనకు సరైన చర్యఅని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఢిల్లీలోని జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ రేడియో విలేఖరికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

తాష్కెంటు ప్రకటనలోగల మూల సిద్ధాంతాలు జర్మనీకికూడా వర్తింపచేయవచ్చునా అన్న ప్రశ్నకు శ్రీమతి ఇందిర ఒక్క జర్మనీ సమస్యకేగాదు అన్ని సమస్యలకూ ఈ మూల సిద్ధాంతాలు వర్తిస్తాయన్నారు. భారత దేశము ఎల్లప్పుడూ ముఖ్యంగా పొరుగు దేశాలతో శాంతి, శాంతియుత సహజీవనాన్ని ఆశించిందని ఇండియా-పాకిస్తానుల మధ్య ఆర్థిక సహకారం వల్ల ఉభయ దేశాలకూ చేకూరగలంతగా సన్నిహిత బంధాలు ఇండియా - పాకిస్తాన్‌లకు ఉన్నాయని శ్రీమతి ఇందిర అన్నారు ఉభయ దేశాలూ తమ శక్తి యుక్తుల్ని కాలాన్ని సర్వాంగీణాభివృద్ధి కార్యాలకు వినియోగించకుండా వృథాచేయడం కూడదనీ శ్రీమతి ఇందిర ఈ ఇంటర్వ్యూలో పేర్కొన్నది.

భారత ప్రభుత్వం తాష్కెంటు ఒప్పందాన్ని తుచతప్పకుండా అమలు పరచదలుస్తున్నదంటూ శ్రీమతిఇందిర భారతదేశంలోని కొన్ని వర్గాలు పాకిస్తాన్‌లో కూడా కొన్ని వర్గాలు ఈ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఈ వర్గాలు పాతికూలాన్నికూడా విస్మరించి తాష్కెంటు ఒప్పందాన్ని అమలు పరచాలని అన్నారు. ఈలోగా ఉభయ దేశాల ఉపసంహరణకు చర్యలు గైకొనబడ్డాయనీ మొదట శాంతి భావాన్ని తొలగించ గలిగితే ఒక్కొక్క చర్య ద్వారా స్నేహ సంబంధాలు నెలకొల్పవచ్చునని భారత దేశం భావిస్తున్నదనీ శ్రీమతి ఇందిర అన్నారు. ఆ విధ్యుక్త అనేక ప్రత్యేక సమస్యలను పరిష్కారానికి చేపట్ట వచ్చునని ఆమె విశ్వాసం వ్యక్తపరిచారు.

జర్మనీ సమస్యకూడా తాష్కెంటు ఒప్పందపు సిద్ధాంతాల్ని అమలు పరచవచ్చునా అన్న ప్రశ్నకామె బిన్నాభిప్రాయంగల రెండు దేశాలు సమిహితమై పరస్పర చర్చల ద్వారా సమస్యలను అవగాహన పరుచుకొని పరిష్కరించుకోడమే తాష్కెంట్ ఒప్పందం ప్రధానాశయం కాబట్టి ఈ ఒప్పందం ఏ సమస్యకైనా అనువర్తి పజేయవచ్చునన్నారు. ఇచ్చి పుచ్చుకొనే స్ఫూర్తి అవసరమనీ అప్పుడు ఏ పరిస్థితులకైనా తాష్కెంటు సిద్ధాంతం అనుసరణీయమనీ శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. ఉభయ పక్షాలూ కూడా తమ మాట మీదనే తాము నిలువాలని పట్టుదలగా ఉన్నట్లయితే మాత్రం కష్టమని ఆమె ప్రస్తావించారు.

ఇంటర్వ్యూ సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధి జర్మనీ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ప్రజలకు తన శుభాకాంక్షల్ని అందజేసింది.

"ఆర్‌గానమ్, వుల్‌గారె" నూనె

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

(పరిశుద్ధి చేయబడిన) ఆముదము నూనెకు బదులు అన్ని విధాలా దాని గుణ గణాలు కలిగి ఉన్న "ఆర్‌గానమ్ వూలుగారే నూనెను డెహ్రాడూన్‌లోని అటవీ పరిశోధనా సంస్థవారు కనుగొన్నారు. ఈనూనె ఎక్కువగా వార్నిష్‌రంగుల్ని ఉత్పత్తి చేసేపరిశ్రమకు ఉపయోగిస్తుంది.

ఇప్పటికల్లా వార్నిష్ రంగులుఉత్పత్తి చేసేవారు, రైలునూనుంచి, "రైలనూల్" నూనెను దిగుమతి చేసుకొనే వారు కాని ప్రభుత్వం దిగుమతులపై ఆంక్షలు విధించటంతో, పరిశుద్ధిచేయబడిన ఆముదం నూనెను విరివిగా ఉపయోగిస్తున్నారు.

క్రొత్తగా కనుగొనబడిన ఈ "ఆర్‌గానమ్ వూలుగారె" నూనె అటు రైలనూ ఉలునూనెకుగాని ఇటు ఆముదము నూనెకుగాని దేనిలోనూ తీసిపోదని గ్యారంటీ ఇస్తున్నారు.

(యు. పి. యస్)

చర్మకారపనివారలకు త్వరలో వేజ్‌బోర్డు

న్యూఢిల్లీ, ఫిబ్ర 6

చర్మకార పరిశ్రమకై ప్రభుత్వం వేతన నిర్ణాయక బోర్డును ఏర్పరచగలదని కేంద్రకార్మిక ఉద్యోగ కల్పన పునరావాస మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నిన్న ఇచ్చట ప్రకటించారు.

....—....

మోటారు సైకిల్ దొంగ అరెస్టు

హైదరాబాదు, ఫిబ్రవరి 6

పెంటలు కియం స్టీవన్ అధికారులు నిన్న ఒక యువకుని అరెస్టుచేసి నెలరోజుల క్రితం అతనిచే దొంగిలించబడిన ఒక మోటారు సైకిలును స్వాధీనపరచుకున్నారు. నగరంలో ఒకఇంటి ముందు ఆపి ఉంచగా మోటారు సైకిలును అతడు దొంగిలించాడట.

వచ్చేనెల ఇండియా-జపాన్‌ల మధ్య అధికార సంప్రదింపులు

టోకియో, ఫిబ్ర 6

వచ్చేనెల తొలివారం ఢిల్లీలో ఇండియా- జపాన్లమధ్య అధికార స్థాయిలో సంప్రదింపులు జరుగుతాయనిజపాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తెలిపాడు.

ఇండియా-జపాన్‌లమధ్య ఇట్టి సంప్రదింపులు జరగనుండటం ఇదే ప్రథమం. ఈ సమావేశంలో అడ్డాయుధ సమస్య వియత్‌నామ్ అభివృద్ధి ఆసియా ఖండానికి సంబంధించిన వ్యవహారాలు ఉభయ దేశాలకు పరస్పర సంబంధించిన విషయాలు ప్రధాన చర్చనీయాంశాలు కాగలవు జపాన్ ఉపప్రధాని విదేశాంగ మంత్రి నొబుసికోఉసిబా నుతికొందరు జపాన్ అధికారులు ఢిల్లీకి వెళ్ళగలరు-

....

పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో రెండు అనధికార బిలులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

ఈ నెల 14 న ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో మంత్రులు గవర్నర్ల నియామకంపై ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా తగు అదుపు ఉండాలని కోరుతూ ఒక అనధికార బిల్లు ప్రవేశపెట్టబడుతుంది. కృష్ణపాల్ సింగ్ ప్రతిపాదించిన ఈ బిల్లుకు బ్యాలెట్‌లో ప్రథమ స్థానం వచ్చింది. ఇదికాక మరో అధికార బిల్లు గూడా చర్చకు రాగలదు. దీనికి బ్యాలెట్‌లో ద్వితీయ స్థానం వచ్చింది. ఇది యశ్‌పాల్ సింగ్ పేరుపై గలదు- ఎన్నికలలో రాజకీయ పార్టీ ఏ అభ్యర్థిపై ఎంత ఖర్చుపెట్టినదీ తెలుపాలని కోరేది-

శ్రీ కె. టి. చాండి ఆహార కార్పొరేషన్ అధ్యక్షునిగా నియామకం

హైదరాబాదు, ఫిబ్రవరి 6

కర్నాటకలోని బిజినెస్ మేనేజ్‌మెంటు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె. టి. చాండి భారత ఆహార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనారని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్పొరేషన్ ప్రస్తుత చైర్మన్ టి. ఎ. పాయ్ ఇటీవలనే తమ పదవికి రాజీనామా చేశారు.

భారత జాతీయ సైన్యం నుండితొలగించినవారికి ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

భారత జాతీయ సైన్యంలో చేరి సర్వీసు నుండి తొలగించబడిన పూర్వ సంస్థానాల సైనికదళాలకు చెందినవారికి కాత్కాలిక ప్రాతిపదికపై భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ఇవ్వగలదు.

ప్రభుత్వం ఇచ్చే ఈ సహాయపురేట్లు వారివారి హోదాలను బట్టి రు.1500 నుండి రు 150 వరకు ఉన్నవి.

....—

పోలీసు జులుంపై ఆక్షేపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఇటీవల ఢిల్లీకేరళలలో జర్నలిస్టులపై పోలీసులు జులుం దిగినందుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆక్షేపణను తెలుపుతూ కేంద్ర హోంమంత్రి శ్రీ నందాకు ఒక టెలిగ్రామ్ పంపింది.

రానున్న 34 ఏండ్లలో ప్రపంచ జనాభా 7 వేల మిలియన్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 6

1965 మధ్యవరకు ప్రపంచ జనాభా 3308 మిలియన్ లయిందని జనాభా పెరుగుదల రేటు ఇలానే ఉంటే 2 వేల సంవత్సరం వచ్చేవరకు (మరో 84 ఏండ్లలో) 7 వేల మిలియన్‌లు కాగలదని జనాభా రిఫరెన్స్ బ్యూరో తెలుపుతున్నది. జనాభా రేటు హెచ్చింపులో లాటిన్ అమెరికా ముందున్నదట, ఆ తర్వాత ఆసియా ఆఫ్రికా దేశాలు వస్తాయి. రానున్న 84 సంవత్సరాలలో యెమిమిరెట యేసువత్సరాల జనాభా పెరుగుదల ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాలలోనే ఉంటుందని ఈ బ్యూరో తెలుపుతున్నది

మహారాష్ట్రలో జనతా పరిషత్

నాగపూర్, ఫిబ్రవరి 6

రాబోవు సాధారణ ఎన్నికలలో కాంగ్రెసును ప్రతిఘటించి ఓడించటానికి మహారాష్ట్రలోని రిపబ్లికన్ పార్టీ పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ లాల్ నిషాన్ అండ్ రివల్యూషనరీ పార్టీలు కలసి "జనతా పరిషత్"గా ఏర్పడటానికి ఒప్పందాలు రిగాయి.

ఇటీవల జరిగిన సమావేశములో ఆయాపార్టీల ప్రతినిధులు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని గూర్చిన విషయాలు చర్చించారు.

(యు.పి.యస్.)

దర్శించండి

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైద్రాబాద్

1966 ఫిబ్రవరి 10 వరకు

రేపు స్త్రీల రోజు

ప్రదర్శనమునకు స్త్రీలకు మాత్రమే ప్రవేశం గలదు.

(EX 66-86)

అఖిలభారత పారిశ్రామికప్రదర్శనం సమర్పించు

అంగవైకల్యంగల సైనికులు, వికలాంగులు, అనాథలనిధి సహాయార్థం

తెలుగు డ్రామాలు

భక్తమార్కండేయ మరియు కళాకాన్

7-2-1966 రాత్రి 9-0 గం॥

గేయాలయం మరియు అడవి మనిషి

9-2-1966 రాత్రి 9-0 గం॥

ఎగ్జిబిషన్ థియేటర్‌లో

ప్రవేశరుసుము: రు. 3/- 2/- 1/-

ఎగ్జిబిషన్ గేట్ల వద్ద దొరుకును.

ప్రోత్సాహికనాటకసమాజాలకు ఇతోధిక ప్రోత్సాహం

పిఠాపురంలో నాటికల పోటీలు; అల్లురామలింగయ్య, రేలంగి హరనాథుడుకు సన్మానం

పిఠాపురం, ఫిబ్రవరి 5

ప్రోత్సాహక నటీనటులకు ఇతోధిక ప్రోత్సాహం కలుగచేయడం అవసరమని నాలుగురోజులపాటు యిక్కడ జయప్రదంగా జరిగిన యువ శ్రీ నాటక కళాపరిషత్ వారి నాటికలపోటీసభలలో పాల్గొన్న పరిముఖులు సూచించారు.

పిఠాపురం యువ (శ్రీ) నాటక కళాపరిషత్తు ద్వితీయ నాటికలపోటీలు జనవరి ఆఖరువారంలో జరిగాయి. మొత్తం 15 నాటికలు ప్రదర్శించారు. జనవరి 28వ తేదీన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు శ్రీ అనేపల్లి సత్యనారాయణమూర్తి పాల్గొనగా వైభవం చేశారు. యువ (శ్రీ) నాటక కళాపరిషత్తు అధ్యక్షులు (శ్రీ) తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి స్వాగతోపన్యాసమిస్తూ యీ సంస్థ ఆశయాలను వివరించారు.

ఆనాడు యీసంస్థతరపున ప్రముఖ సినీహాస్యనటుడు (శ్రీ) అల్లు రామలింగయ్యకు సన్మానం జరిగింది. సన్మానానికి (శ్రీ) రామలింగయ్య కృతజ్ఞత తెలుపుతూ ప్రతిష్ఠకి కీర్తిండి, ఐట్లా తరువాత మరన్నుకు ఆహ్లాదం కలిగించే కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు.

శాసనమండలి సభ్యులు (శ్రీ) తుమ్మలపల్లి వీరభద్రరావు యీ పరిషత్తుకు తమ శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక ప్రజలంతా దీనికి ఉదారముగా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

రెండవరోజున సభకు కాకినాడ గూడెం లయన్స్ క్లబ్ అధ్యక్షులు (శ్రీ) పి. ఎల్. కేయార్ అధ్యక్షత వహించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రములో ప్రొడ్యూసర్ (శ్రీ) ప్రయాగ నరసింహశాస్త్రి ప్రసంగిస్తూ నాటకకళ విశిష్టతనుగురించి నటీనటుల కర్తవ్యాన్ని గురించి వివరించారు.

సుమారు 14 సంవత్సరాలుగా సైన్యంలోఉంటూ గత మూడు సంవత్సరాలుగా యుద్ధరంగంలో పనిచేస్తున్న మాధవరం గ్రామస్థుడు సుబేదార్ శేషయ్య మన సైనికరంగాన్ని గురించి, యుద్ధ తంత్రాన్ని గురించి, ఉపన్యాసమిచ్చారు.

మూడవరోజు సభకు (శ్రీ) కోరాడ నరసింహారావు అధ్యక్షత వహించారు. ప్రఖ్యాత సినీహాస్యనటుడు (శ్రీ) రేలంగి వెంకట్రామయ్యను పరిషత్తువారు సన్మానించారు. (శ్రీ) రేలంగి సన్మానానికి కృతజ్ఞతతెలుపుతూ నటుడుగా తన అనుభవాలను వివరించి సభ్యతగల హాస్యతను అందజేయడం చాలా కష్టమైనదని అన్నారు.

ఆ రోజున (శ్రీ) ధారా రామశాస్త్రి (శ్రీ) ధారా రాధాకృష్ణమూర్తి ప్రత్యేకఆహ్వానంపై యీ కార్యక్రమంలో పాల్గొని తమ నాట్యావధానం ప్రదర్శించారు.

చిరంజీవులు మల్లాది మురళి (ఎనిమిది సంవత్సరాలు), ఈదర సుబ్బలక్ష్మి (ఆరుసంవత్సరాలు) భరతనాట్యంచేశారు. వీరికి (శ్రీ) తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి రజతపాత్రలు బహూకరించారు.

ఆఖరిరోజు సభకు శాసనమండలి సభ్యులు (శ్రీ) తుమ్మలపల్లి వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

ప్రముఖ సినీనటుడు (శ్రీ) హరనాథ్‌ను పరిషత్తువారు సన్మానించి వెండిపళ్లెంబహూకరించారు. సన్మానానికి (శ్రీ) హరనాథ్ కృతజ్ఞత తెలుపుతూ ప్రొఫెషనల్ నటీనటులు ఏవో కొద్దినాటకాలలో వేషాలు వేయడములోనే తృప్తిపొంది సినిమాలలో చేరటానికి ఆతృత చెందడంకంటె యీ రంగంలో మరింతగా నైపుణ్యం సంపాదించుకొనడానికి కృషి చేయాలని కోరారు. సినిమాల్లో నటించేవారికంటె విశేషమైన సామర్థ్యంతో నటించేవారు నాటకరంగంలోవున్నారని, అయినా ప్రొఫెషనల్ సమాజాలు మరికొంత పురోభివృద్ధిని సాధించవలసి వున్నదని హరనాథ్ తెలిపారు.

చివరిరోజున కాకినాడ గూడెంకు చెందిన (శ్రీ) యడ్డనపూడి సూర్యనారాయణమూర్తి కుమార్తె (వయస్సు 10) సంవత్సరాలు) భరతనాట్యప్రదర్శనకూడా జరిగింది.

(శ్రీ) పోలిశెట్టి రంగనాయకులు యీ నాటికలపోటీలకు ఏకయిక న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఈ కింది వారికి బహుమతులు లభించాయి.

ఉత్తమప్రదర్శనం భీమవరం శారదా ఆర్టుథియేటర్సువారి "చివరకు మిగిలింది" ఉత్తమ ద్వితీయ ప్రదర్శనం. భీమవరం శారదా ఆర్టు థియేటర్సు వారి "కళాజీవి" ఉత్తమ నటుడు, (శ్రీ) కె.వి రాజు(ఆర్. కె. నికేతన్ కోలమూరు) ఉత్తమ ద్వితీయనటుడు, (శ్రీ) కె.వి భాస్కరరావు. ఉత్తమనటి శ్రీమతి జయశ్రీ (శారదా ఆర్టుథియేటర్ భీమవరం) ఉత్తమద్వితీయనటి. నిర్మల, ఉత్తమ హాస్యనటుడు, శ్రీ వీరన్న (కెట్టి. ఉత్తమ రచన, 'అంతా ఇంతే' (శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ) ఉత్తమ దర్శకత్వం, "చివరకు మిగిలింది" (కె. వి. భాస్కరరావు), రంగాలంకరణ-శారదా ఆర్టు థియేటర్సువారి "కళాజీవి",

క్రీడారంగం

ఇంగ్లండుపై ఆస్ట్రేలియా ఇన్నింగ్సు విజయం

అడిలాయిడ్, ఫిబ్రవరి 5

ఆస్ట్రేలియా, ఇంగ్లండుల మధ్య జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా-ఇంగ్లండువయి ఇన్నింగ్సు విజయంపొందింది. ఈటెస్టు నాలుగు రోజులలోనే పూర్తి అయింది. ఇంతకుముందుజరిగిన మూడవటెస్టులో ఇంగ్లండు కూడా ఇదే విధంగా ఆస్ట్రేలియాపై విజయం పొందింది. అంతకు ముందుజరిగిన మొదటిరెండు టెస్టులూ డ్రా అయినవి. ఇక ఆఖరు టెస్టులో ఎవరు విజయం సంపాదిస్తే వారికి ఈ రత్నపురు దక్కుతుంది. అందుచే ఆఖరు టెస్టు అత్యంత ఉత్సాహ జనకంగా ఉంటుందని ఆశించవచ్చు.

ఇంగ్లండు జట్టుకుచెందిన బారింగ్టన్ చాలా నైపుణ్యంతో ఆడి సెంచరీ సాధించి కూడా ప్రయోజనంలేకుండా పోయింది. టెట్‌మస్ కూడా చక్కగా ఆడి 53 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్ళు ఫీల్డింగు చక్కగా చేశారు. నైట్ హాకే బౌలింగుఅద్భుతంగా చేసి ఇంగ్లండు 5 వికెట్లు పడగొట్ట గలిగాడు. అయితే బారింగ్‌టన్ అవుట్ కావడముతో ఇంగ్లండు జట్టంతా అవుట్ కావడం ఆట్టేసేపు పట్టలేదు. ఆస్ట్రేలియా జట్టు ఆటగాళ్ళు సిన్సన్ నాయకత్వము కింద అద్భుతమైన టీమ్‌స్పిరిట్ ప్రదర్శించారు. ఆఖరి టెస్టుకై ఆస్ట్రేలియా జట్టు తిరిగి అదే టీమును ఎన్నుకున్నారు. స్కోరు వివరాలు:- ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు 241 పరుగులు ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు 516 పరుగులు; ఇంగ్లండు రెండవఇన్నింగ్సు 266 పరుగులు.

బొంబాయి జట్టు 8 వ సారి రంజీట్రాఫీ ఫైనల్స్ ప్రవేశము

బొంబాయి, ఫిబ్ర 5

బొంబాయి జట్టు ఇప్పటివరకు 7 సార్లు వరుసగా రంజీ ట్రాఫీ ఫయినల్ గెలుచుకున్నారు. ఇప్పుడు 18 వ సారిగా వీరు మళ్ళీ ఫైనల్‌లో ప్రవేశించారు. వీరుఈస్టుజోన్ ఛాంపియన్ అయిన బెంగాల్‌ను ఈసారి సెమిఫయినల్‌లో ఓడించారు.

వీరు ఫయినల్‌లో మైసూర్-రాజస్థాన్ జట్లు ఆడగా గెలిచినవారితో యెదుర్కొనవలసి వుంది. ఈపోటీ ఫిబ్రవరి ప్రారంభము అవుతుంది.

వింబుల్డన్ పోటీ కై ఆస్ట్రేలియాజట్టు

సిడ్నీ, ఫిబ్రవరి 5

ఆస్ట్రేలియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ వారు ఈరోజు వింబుల్డన్ పోటీలో పాల్గొనేవారిపేర్లు ప్రకటించారు. ఈ జట్టులో నలుగురు పురుషులు, ఇద్దరు స్త్రీలు ఉన్నారు. వీరు ఇటలీలో, అమెరికాలో మరియువింబుల్డన్ పోటీలలో పాల్గొంటారు.

ఆటగాళ్ళ పేరు:

టానీరోషి, బిల్ బావరీ, రోడ్‌లేవర్, ఓవెన్ డేవిడ్సన్, కెర్రిమెల్ విల్లీ మరియు కెరెన్, కాంబర్.

వీరు ఏప్రిల్‌లో ఆస్ట్రేలియానుండి బయలుదేరుతారు.

రాష్ట్ర టెన్నిస్‌పోటీలు

గిన్‌మెన్‌పై మోహన్‌రాజ్ విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఫతేమైదాన్‌లో జరిగిన టెన్నిస్ పోటీలలో ఎక్కువగా ఆకర్షించ బడ్డ ఆటగాళ్లు స్వీడన్ దేశపు టెన్నిస్ ఆటగాళ్ళు హాన్‌సన్ మెన్, హాకన్ జార్‌లు అయితే గిన్‌మెన్ యూనివర్సిటీ ఆటగాడు మోహన్ రాజ్ చేతుల్లో వోడిపోయాడు (6-8, 1-6, 6-4) జార్ మాత్రం కుంజూను వోడించాడు. (6-0, 6-8) కుంజూ జార్ ధాటికి తట్టుకోలేకపోయాడు.

ఎస్. పి. మిశ్రా కొలంబియా ఆటగాడు ఆల్వారీజ్‌ను, గ్రీస్ ఆటగాడు కులాగపోలస్‌ను వోడించాడు. మిశ్రా ఈ పోటీల్లో ప్రాక్టీస్‌లో ఆడినట్టు చురుకనగా ఆడి గెలుచుకొన్నాడు.

అయితే శంభునాథ్ మిశ్రా, హీరాలాల్ దాస్‌తో వోడిపోవడమునూ తమ ప్రేక్షకులలో కొంత ఆశ్చర్యాన్ని కలిగించకపోలేదు, శంభునాథ్ మిశ్రా మొదటిసెట్టు 8-6 పాయింట్లతో గెలుచుకొన్నాడు. తదుపరి వరుసగా రెండు సెట్లు 4-6, 2-6 పాయింట్లతో వోడిపోయాడు.

శ్యామ్‌మినోత్రా, వినయ్ ధావన్ మరియు గెన్‌మాన్, హాకన్‌జార్‌ల మధ్య జరుగుతున్న డబుల్స్‌మాచ్ వెలుతురు సరిగా లేనికారణంగా మొదటి సెట్టు పూర్తి కాకుండానే 9-8 పాయింట్లవద్ద ఆపవలసి వచ్చింది.

లాల్, శివప్రకాశ్ మిశ్రాలు క్వార్టర్ ఫైనల్ ప్రవేశం

ప్రేమ్‌జీత్‌లాల్ యూనివర్సిటీఆటగాడు ఎ. కె. మోహన్‌రాజ్‌ను 6-1, 6-1 సెట్లలో వోడించి క్వార్టర్ ఫయినల్స్‌చేరుకొన్నాడు జపాన్ డేవిస్ కప్ ఆటగాడు ఇషిగురో ఇంకా ఈ ఫతేమైదాన్ కోర్టుకు అలవాటు పడకపోవడం వల్ల ఇతడు నిలోన్ ఆటగాడు కుమార్‌తో ఆడిన ఆట మూడు సెట్ల వరకూ పొడిగించబడింది. అయితే ఇషిగురో ఆఖరు సెట్టులో కుమారకు ఒక్క గేముకూడా జారవిడవలేదు.

రెండవ జపానీస్ డేవిస్ కప్ ఆటగాడు వతనబే వినయ్‌ధావన్‌ను 6-2, 6-3 సెట్లలోవోడించాడు. శివప్రకాశ్ మిశ్రా అజిత్‌లాల్‌ను 6-0, 6-2 సెట్లతో వోడించాడు. ఇతడు మరి ఇద్దరిని ఎన్. వి. ప్రతాప్, నరేందాలను వరుసగా వోడించి ప్రి క్వార్టర్ ఫయినల్స్ చేరుకొన్నాడు

ఈ టోర్నమెంటులో స్త్రీలు మొదటిసారిగా నేడు దర్శనమిచ్చారు. అయితే వీరి పోటీలు సింగిల్ దాబాడు క్లబ్ కోర్టులలో జరిగాయి. మిస్. కరోలీ ప్రోజన్, మిస్సర్స్ జి. కె. రెడ్డిని 6-2, 6-0 సెట్లలో ఓడించింది. రెండవ రౌండ్‌లో రేఖామిశ్రా మిస్. ఆగిన్‌ను 6-2, 6-1 సెట్లలో వోడించింది.

గజ యీతగాడు

పోర్ట్సుమౌత్, (ఇంగ్లండు) ఫిబ్రవరి 5

అరు సంవత్సరాల కుర్రవాడొకడు, పేరు గేరీ పేటెట్ ఇచ్చట ఈతగాళ్ళ వందర్ని ఆశ్చర్యచకితుల్ని చేసి బంగారు పతకం ఒకటి గెలుచుకున్నాడు. యీ పతకంపేరు "బిటిష్ అమెచూర్ స్విమ్మింగ్ అసోసియేషన్ గోల్డు ఫర్ వైవింగ్ అవార్డు".

గంటసేపు జరిగిన ఈ పందెములో ఇతడు వంద గజాల దూరం పూర్తిగా ఐట్లలు ధరించి 4 నిముషాల లోపల మరియు 1000 గజాల దూరం 80 నిముషాలలోపల ఈద గలిగాడు.

అఖిలభారత అంతర్ రైల్వే హాకీపోటీ

కలకత్తా, ఫిబ్రవరి 5

ఉత్తరమండలం రైల్వేజట్టు 1966వ సంవత్సరం అఖిలభారత అంతర రైల్వే హాకీ పోటీని ఈరోజు ఇచ్చట గెలుచుకొంది. వీరు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టును (పేరంబూరు) 4-2 గోల్సుతో ఓడించారు. ఇది ఈ జట్టు గెలుచుకోవడం వరుసగా ఇది మూడవ సంవత్సరం.

రైల్వేజట్లన్నిటిలో ఈ జట్టుదేవయి చేయి. ఈ సంగతి ఇప్పటికి వరుసగా వీరు అయిదుసార్లు ఫయినల్స్‌చేరుకోవడం వల్లను, అందులో నాలుగుసార్లు పోటీ గెలుచుకోవడంవల్లనూ ధృవపడింది. అయితే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు తమ ఆటతో ప్రేక్షకుల హృదయాలను వశపరచుకొంది. వీరు మొదట 0-4 గోళ్ళతో వెనుక వుండి తదుపరి వరుసగా రెండుగోళ్ళుచేశారు.

హర్‌బిందర్‌సింగ్ సెంటర్ ఫార్వర్డు (2), ముఖ్ తెన్ సింగ్ లెఫ్టుబాక్ మరియు హరిజెన్ ఇన్ సైడ్ రైట్ చెరొక గోలు గెలిచిన జట్టులో పంచుకొన్నారు-

ఓడిన జట్టులో రాజగోపాల్ ఔట్ సైడ్ రైట్, లెఫ్టుబాక్ మురుగేశన్ చెరొక గోలు సాధించారు-

బిహారుపై కేరళ జట్టు విజయం

క్విలన్, ఫిబ్రవరి 5

ఇచ్చట ఈసాయంత్రం జరిగిన నేషనల్ ఫుట్ బాల్ టోర్నమెంటులో కేరళ జట్టు బిహారు జట్టుపై 5-3 గోలుతో గెలుచుకొంది- వీరుమొదటి నిముషంలో బిహారుజట్టు చేసినగోలుతో పోరాటం ప్రారంభించారు- వీరు విరామ సమయములో 2-1 గోల్సుతో ముందుగా వున్నారు- కేరళ జట్టు ఇప్పుడు క్వార్టర్ ఫయినల్‌లో ఆంధ్ర జట్టును ఎదుర్కొనవలసి వుంది-

స్టేడియంలో ప్రక్కిరిసిన జనమంతా తమ జట్టు ఆటలో ప్రదర్శించిన నైపుణ్యాన్ని వారు 5-3 గోల్సులో గెలిచిన కారణంగా వారిని ప్రస్తుతిస్తూ ఆట చివరన కరతాళధ్వనులతో ముంచెత్తారు.

ఢిల్లీలో బియ్యం రేషన్ సగానికి కోత

కేరళకు సప్లయి చేసే నిమిత్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

కేరళకు ప్రతినెలా 2500 నుండి 3 వేలటన్నులదాకా బియ్యం పంపించేదుకుగాను ఢిల్లీవాసులకు రేషన్ పై ఇచ్చే బియ్యం కోటా సగానికి తగ్గించబడుతుంది.

నిన్న కేంద్రహోం మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈనిర్ణయము గయికొనబడింది.



ప్రపంచంలోకెల్ల అతిపెద్దదయిన విమానమిది. మామూలు విమానాలలో కన్న ఇందులో ఐదురెట్ల రకును రవాణాచేయవచ్చు. కాలిఫోర్నియా విమానాశ్రయం నుండి ఈ సూపర్ గిప్పీ విమానంలో చంద్రమండల ప్రయోగాలకు ఉద్దేశించిన రెండు భారీ రాకెట్ పరికరాలన్నింటినీతీసుకుపోవచ్చు.

టెలివిజన్ కథ

సర్వకాలాలలోనూ విశేష పరిజ్ఞానమాలకు దోహదపడే పరికరాలలో ఒక దానిని కనిపెట్టిన లభయి సంవత్సరాలైన సందర్భంలో లండనులో ఇటీవల టెలివిజను సొసైటీ అధ్యర్యాన విందు జరిగినది. టెలివిజను బహిరంగ ప్రదర్శన మొదటిసారి జరిగి నలభయి సంవత్సరాలైనది.

దక్షిణ ఇంగ్లండ్‌లో నివసించిన జానుబిర్డ్ బెయిర్డు తను కనిపెట్టిన టెలివిజనును లండను, రాయల్ ఇన్సుటిట్యూషనులో మొదటిసారి ప్రదర్శించినారు. రేడియోద్వారా బొమ్మలను పంపించడానికి వారు రూపొందించిన పద్ధతిని అంతకు పూర్వం కొన్ని రోజుల క్రిందట చూచిన వారిలో నేనొకణ్ణి. ఉత్తర లండనులోని ఒక భవనంలో మేము సమావేశమైనాము. మేడమీద ఒక గదిలోఉన్న ఒక్కవ్యక్తి బొమ్మను కింది అంతస్థులోని మాకు చూపించినారు. అప్పటిలో నేను పత్రికా విలేకరిని, నమ్మలేకపోయినాను, కనిపించకుండా ఎక్కడో ఉంటవనుకుని తీగెలకోసం వెతికాను. కనిపించలేదు.

ఒక అద్భుతాన్ని చూచానన్న నమ్మకం కలిగినది చివరికి. ఒక వ్యాసం వ్రాశాను. మొదట నేను అభిప్రాయపడినట్టే ఇదంతా అసంభవమని మా పత్రికా కార్యాలయం కూడా అభిప్రాయపడినది. బెయిర్డు తరపున నేను వాదించవలసి వచ్చినది.

ఈనాడు బ్రిటను జనాభాలో మాటికి ఎనభయిమంది టెలివిజను ఎక్కువగా చూస్తున్నారు. వారిలో నేనూ ఒక్కణ్ణి. ప్రసారంలోగానీ, ప్రసారాలను స్వీకరించే నా పరికరంలోగానీ కొంచెం పొరపాటు జరిగినా చాలాకోపం వస్తుంది నాకు. అయినప్పటికీ నా దృష్టిలో టెలివిజను ఇప్పటికీ ఒక అద్భుతము.

లండనులో జనవరిలో జరిగిన టెలివిజను ఉత్సవాల విందుకు మొదటిసారి టెలివిజనులో బొమ్మ కనిపించిన వ్యక్తి విలియం టెయిన్టను వచ్చాడు. అప్పుడు వారి వయస్సు పద్దెనిమిది సంవత్సరాలు. ఒక కార్యాలయంలో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తూండేవాడు. ఇప్పుడు గుమాస్తాగా పనిచేస్తున్నాడు. మొదటిసారి టెలివిజనులో తన బొమ్మ ప్రసారమైన రోజులలో లండను, సోహోలోని సినిమా ఫిలిములను అద్దెకు తీసుకొనే సంస్థలో పనిచేస్తూండేవాడు.

ఆ సంస్థ పైఅంతస్థులోని గదులలో బెయిర్డు పనిచేస్తూండేవాడు. ఒక మధ్యాహ్నం కిందికి వచ్చి కొంచెం సహాయం చెయ్యుమని టెయిన్టనును కోరినాడు, పైఅంతస్థులో ఒక కెమెరా దాని ఎదుట వేడిగా, వెలుగును వెదజిమ్ముతున్న దీపాల వరుసలు రెండు. వాటి ఎదురుగా టెయిన్టను కూర్చోపెట్టాడు.

"సరిగ్గా కూర్చున్నానో లేదో అప్పుడే సంభ్రమంగా చేసేశాను. నేను చేసేశాను." అని బెయిర్డు అరిచాడు. అంతస్థుచుట్టూ గంతులు వేయ ప్రారంభించాడు బెయిర్డు" అని టెయిన్టను చెబుతాడు.

కొద్ది క్షణాల తరువాత సీట్‌లోనుంచి టెయిన్టన్‌ను నెట్టేశాడు బెయిర్డు. తను కూర్చున్నాడు, ట్రాన్స్‌మిటర్ అవతలి చివరికి టెయిన్టను వెళ్ళాడు. "తెర మీద బెయిర్డు ముఖం రేఖాచిత్రాన్ని చూడగలిగాను" అని టెయిన్టను చెబుతాడు. అంత స్పష్టంగా లేదు. అయితే ఒక ముఖాన్ని స్పష్టంగా చూచాను అంటాడు. ఆ తరువాత ఉత్తర లండనులో ఒక తెరమీద ముఖాన్ని నేను చూడగలిగాను-ఆ తరువాత 1926 జనవరిలో బ్రిటను రాయల్ ఇన్స్‌టిట్యూషను సభ్యులు చూచారు.

అయితే ప్రేక్షకులు చూడడానికి వీలుగా బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను మొదటి కార్యక్రమాన్ని 936 లో ప్రసారం చేసే వరకూ ప్రపంచంలో మొదటి టెలివిజను కార్యక్రమం ప్రసారం జరుగలేదు. టెయిర్డు కనిపెట్టిన పద్ధతులకు ఆ తరువాత పది సంవత్సరాలలో చాలా మెరుగులు దిద్దినారు. టెలివిజను సాధ్యమని టెయిర్డు నిరూపించడం జరిగిన తరువాత ఈనాడు వాడుకలో ఉన్న టెలివిజను సెట్లను రూపొందించడానికి దోహదపడిన ప్రత్యేక ప్రావీణ్యాలుగల వారందరూ రంగంలోకి దిగినారు.

దేశమంతటికి ప్రయోజనం కలిగించే ఈ కొత్త పరికరాన్ని బ్రిటను ఉపయోగించుకొనడానికి వీలులేకుండా రెండవ ప్రపంచ యుద్ధం వచ్చినది. 1939 నుంచి 1946 వరకూ బి.బి.సినిమూసేశారు.

ఇండిపెండెంట్ టెలివిజను పని చేయడం ప్రారంభించడంతో బ్రిటనులో వాణిజ్య పద్ధతిలో టెలివిజను కార్యక్రమాలు 1955లో ప్రారంభమైనవి. బిబిసి రెండవ ఛానల్ 1964 లో ప్రారంభమైనది.

ఈనాడు ఇండిపెండెంట్, బిబిసి టెలివిజను కార్యక్రమాలు దేశమంతటికి ప్రసారమవుతున్నయ్. ఐరోపా దేశాల టెలివిజను సంస్థలతో బిబిసికి సంబంధమున్నది. వాటి కార్యక్రమాలను తను ప్రసారం చేస్తూంటుంది. బిబిసి కార్యక్రమాలను ఆయా సంస్థలు ప్రసారం చేస్తూంటవి. టెల్‌స్టార్ కృత్రిమ ఉపగ్రహం ద్వారా అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా అమెరికాతో టెలివిజను కార్యక్రమాలను మార్చుకోవడం కొద్ది సంవత్సరాల కిందట ప్రారంభమైనది.

నలభై సంవత్సరాలలో టెలివిజను ప్రపంచమంతటా ఇన్ని మార్పులు తీసుకొని వస్తుందని టెలివిజనులో చూపించవలసిన మొదటి వ్యక్తిగా టెయిన్టన్‌ను ఎంచుకొన్నప్పుడు బెయిర్డు ఊహించి ఉండడను కుంటాను. అంతేకాదు.... కొత్తగా రూపొందిన టెలివిజను మనుషులలో టెయిన్టను మొదటివాడు కాబోతున్నాడని బెయిర్డు కానీ ఆ మాటకువస్తే టెయిన్టనుగానీ అనుకొని ఉండరు.

టెలివిజను మనుషులలో టెయిన్టను మొదటివాడు కావడం జరిగినది మరి. లండను టెలివిజను సొసైటీ వార్షికోత్సవం ప్రారంభానికి ముందు ఒక స్టూడియోలో టెలివిజను ప్రసారాలు చెయ్యడానికి ఉపయోగించే ఆధునిక పరికరాలను టెయిన్టనుకు చూపించినారు ఆనాడు ఆ అంతస్థుమీద బెయిర్డు తనకు చూపించిన తీగెలూ తదితర పరికరాలకూ, ఈ ఆధునిక పరికరాలకూ అట్టే లేడా యేమీ లేదని టెయిన్టను అనుకున్నాడు.

ఈ ఉత్సవాలకు శ్రీమతి బెయిర్డు కూడా వచ్చినది. ఆమె కూడా ఇదే విధంగా భావించినది. స్వర్గీయుడైన తన భర్త ఆనాడు ఉపయోగించిన తీగెలూ తదితర పరికరాలూ ఈ నాటికీ ఆమెకు గుర్తున్నవి.

ఎంతసేపు టెలివిజను ప్రసారాలను చూస్తారో అంతసేపటికి మాత్రమే కాకాదార్లు డబ్బుచెల్లించే టెలివిజను కార్యక్రమాల పద్ధతికి బ్రిటను పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ అంథోని వెడ్జ్‌వుడ్ బెన్ ఇటీవల ప్రారంభోత్సవం చేసినారు. బ్రిటిష్ పోస్టాఫీస్ ఇచ్చిన లైసెన్సుతో లండనులోని పేటివి లిమిటెడ్ అనే సంస్థ ఈ టెలివిజను ప్రసారాల పద్ధతిని ప్రయోగంగా నిర్వహిస్తున్నది. ఈ ప్రయోగం మూడు సంవత్సరాలు జరుగుతుంది. ఈ కార్యక్రమాలను గురించి 10,000 మంది కాకాదార్ల అభిప్రాయాలను తెలుసుకుంటారు.

రంగుల ప్రసారాలను ఈ పద్ధతిలో తెరమీద వెంటనే చూడవచ్చు. 525 లైన్లలో సోహోలోని ఒక స్టూడియోనుంచి ఈ కార్యక్రమాలు వారానికి 50 గంటలు ప్రసారమవుతవి. లండనులోని రెండు ప్రాంతాలకు ప్రసారమవుతయ్ ఈ కార్యక్రమాలు.

టెలివిజను రిసీవర్‌కు చిన్న మీటరొకటి తగిలించి ఉంటుంది. కార్యక్రమం ఎంతసేపు ప్రసారమవుతుందనే దానిని బట్టి ఉంటుంది మీటర్‌లో ఎంత డబ్బు వేయవలసినదీ, వేయవలసిన మొత్తాన్ని స్టుడియో కేంద్రం నిర్ధరించుతుంది. ఎంత డబ్బు మీటర్‌లో వేస్తే ఎంతసేపు టెలివిజను కార్యక్రమాన్ని చూడవచ్చునో యీ కేంద్రంలోని పరికరాలు నిర్ణయిస్తవి. ఈ పద్ధతిలో టెలివిజను కార్యక్రమాలు బ్రిటనులో వాణిజ్య పద్ధతిలో టెలివిజను కార్యక్రమాలు 1955లో ప్రారంభమైనవి. బిబిసి రెండవ ఛానల్ 1964 లో ప్రారంభమైనది.

ఈనాడు ఇండిపెండెంట్, బిబిసి టెలివిజను కార్యక్రమాలు దేశమంతటికి ప్రసారమవుతున్నయ్. ఐరోపా దేశాల టెలివిజను సంస్థలతో బిబిసికి సంబంధమున్నది. వాటి కార్యక్రమాలను తను ప్రసారం చేస్తూంటుంది. బిబిసి కార్యక్రమాలను ఆయా సంస్థలు ప్రసారం చేస్తూంటవి. టెల్‌స్టార్ కృత్రిమ ఉపగ్రహం ద్వారా అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా అమెరికాతో టెలివిజను కార్యక్రమాలను మార్చుకోవడం కొద్ది సంవత్సరాల కిందట ప్రారంభమైనది.

నలభై సంవత్సరాలలో టెలివిజను ప్రపంచమంతటా ఇన్ని మార్పులు తీసుకొని వస్తుందని టెలివిజనులో చూపించవలసిన మొదటి వ్యక్తిగా టెయిన్టన్‌ను ఎంచుకొన్నప్పుడు బెయిర్డు ఊహించి ఉండడను కుంటాను. అంతేకాదు.... కొత్తగా రూపొందిన టెలివిజను మనుషులలో టెయిన్టను మొదటివాడు కాబోతున్నాడని బెయిర్డు కానీ ఆ మాటకువస్తే టెయిన్టనుగానీ అనుకొని ఉండరు.

టెలివిజను మనుషులలో టెయిన్టను మొదటివాడు కావడం జరిగినది మరి. లండను టెలివిజను సొసైటీ వార్షికోత్సవం ప్రారంభానికి ముందు ఒక స్టూడియోలో టెలివిజను ప్రసారాలు చెయ్యడానికి ఉపయోగించే ఆధునిక పరికరాలను టెయిన్టనుకు చూపించినారు ఆనాడు ఆ అంతస్థుమీద బెయిర్డు తనకు చూపించిన తీగెలూ తదితర పరికరాలకూ, ఈ ఆధునిక పరికరాలకూ అట్టే లేడా యేమీ లేదని టెయిన్టను అనుకున్నాడు.

ఈ ఉత్సవాలకు శ్రీమతి బెయిర్డు కూడా వచ్చినది. ఆమె కూడా ఇదే విధంగా భావించినది. స్వర్గీయుడైన తన భర్త ఆనాడు ఉపయోగించిన తీగెలూ తదితర పరికరాలూ ఈ నాటికీ ఆమెకు గుర్తున్నవి.

జవహర్ సేతువు ప్రారంభోత్సవం

పాట్నాలో ప్రధాని ఇందిరకు 2 లక్షలు రక్షణనిధి సమర్పణ

డెహి-ఆన్. సోనే, ఫిబ్ర 5

ఆసియాలోకెల్ల సుదీర్ఘమైన 10044 అడుగుల పొడవుగల సోనేనది వంతెనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవంజరిపి జాతికి అంకితం కావించింది. ఈ వంతెన నిర్మాణానికి 269 లక్షలు వ్యయమైంది. స్వర్గీయ నెహ్రూ పేరిట ఈ వంతెనకు జవహర్ సేతువు అని నామకరణం చేశారు. ఆసియా రహదారుల నిర్మాణంలో ఈవంతెన అతికీలకమైన వంతెన అయింది. దీని ద్వారా టర్కినుండి వీట్నాంకు, ఇరాన్ నుండి ఇండొనీషియాకు రాకపోకల సౌకర్యాలకు అనువైన రహదార్లుఏర్పడుతాయి. ప్రస్తుతానికి మనదేశంలో ఏ వంతెనమీదనూ నడువ వీలుకాని అతి భారీ శకటాల్ని కూడా ఈ జవహర్ సేతువుపై నడువవచ్చు.

సేవు కత్తిరించి ప్రధాని శ్రీమతి ఇందిర ఈ వంతెనపై కొంతదూరం ప్రయాణంచేసింది.

మునుపు రవాణా మంత్రిగాఉన్న శ్రీ జగజీవనరాం ఈ వంతెనకు 1963 ఫిబ్రవరి 16 న శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మాణం 1965 డిసెంబరు 31న పూర్తి అయింది. దీని నిర్మాణంలో 18 వేల టన్నుల సిమెంటు, 2200 టన్నుల సాధారణ ఉక్కు, 700 టన్నుల భారీ ఉక్కు వినియోగమయ్యాయి. మూడేళ్ళపాటు రోజూ 2500 మంది ఈ వంతెన నిర్మాణంలో పాల్గొన్నారు.

నేడీ వంతెన ప్రారంభోత్సవం నిమిత్తం "పుష్పక" విమానంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉదయం పాట్నా నగరానికి వచ్చారు. ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి కె.బి. సాహే ఆమెకు స్వాగతమీయగా బిహార్ మంత్రివర్గ సభ్యులను ఇతర ప్రముఖులను ముఖ్యమంత్రి శ్రీ సాహే పరిచయంచేశారు. విమానాశ్రయంవద్ద గుమిగూడిన ప్రజలు 'ఇందిరా బహెనుకు జై' అని నినాదాలుచేశారు. ఆమె అక్కడఉన్న సైనికాధికారులవద్దకు వెళ్ళి బిహార్ బటాలియన్‌లోని వారి యోగక్షేమాల్ని గురించి లెఫ్టినెంట్ కర్నల్ ఎన్. సిద్ధుతో పరామర్శించింది.

ఆమె జీపులో ప్రజలమధ్యకు వెళ్ళి వారి అభినందనలను ముకళిత హస్తాలతో అందుకొన్నది. 20 నిమిషాల పాటు ఆమె విమానాశ్రయంలోగడిపి మరో విమానంలో సోనే వద్దకు చేరుకున్నది. ఆమెవెంట బిహార్ ముఖ్యమంత్రి శ్రీ సాహే, విద్యామంత్రి శ్రీ ఎస్. ఎన్. సిన్హా, స్వర్గీయ లాల్ బహద్దర్

గోల్కొండ గ్రంథాలయము నుండి

సూరదాసు పదాలు

(స్వేచ్ఛానుసరణ)

అనుకర్త: దుర్గానంద్

పు: 102 వెల: రు. 1-00

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తిలక్‌రోడ్ హైదరాబాదు

హిందీ సాహిత్యంలో స్వర్ణయుగమని పేరెన్నికగన్న భక్తకవుల యుగములో సూరదాసు సూర్యుడు లాంటివాడని తులసీదాసు చంద్రుడి వంటివాడని ప్రసిద్ధి. కబీరు, మీరాబాయి కూడా ఈ భక్తకవుల్లో అంతే ప్రసిద్ధి పొందినవారు- హిందీభాష అవధులను దాటి భారతదేశమంతటా వీరువ్యాపించిపోయారు. వీరిలో తెలుగు వాళ్ళకు సూరదాసు అంతగా మరీ తెలిసినవాడు కాదు. కృష్ణభక్తి పారవశ్యములో హృదయంతరసీమలను స్పందింపజేసే సూరదాసు అంతగా ప్రచారంలోకి రాకపోవడానికి చాలా కారణాలున్నాయి. వాటిలో అనువాదాలు లేకపోవడము రెండోది కృష్ణభక్తి కావ్యాలు తెలుగు కవుల చిత్తోల్లాలుగా ఉండడం కూడా ప్రధాన కారణాలు.

సూరదాస్ భాగవత సారాన్ని "సూరసాగర్"గా తన భక్తి పారవశ్యాన్ని కాత్మికంగా- కవిత్వంగా చెప్పే "సూరసారావళి" అనే గ్రంథాలుగా రచించారు.

"హిందీ కవుల్లో నిజంగా ఆధునికులలోగాని ప్రాచీనుల్లోగాని విశ్వకవి అ చెప్పవలసివస్తే ఒక్క సూరదాసునే చెప్పాలి"అని దుర్గానంద్ తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని వెలిబుచ్చారు సూరదాస్‌లో ఆదర్శం పేరుతోవచ్చిన సాంప్రదాయకతలేదు- భక్తివుంటికాని అది కావ్యసిద్ధిపొంది కావ్యానికి రసాత్మకతనిచ్చింది. ఆయన బాలకృష్ణుని క్రీడలోఉన్న మనో విశ్లేషణ అనితర సాధ్యం అని దుర్గానంద్‌గారు తెలుపుతున్నారు. ఇది సాహిత్యకంగా వివాదాస్పదమైన అంశం.

ఏది ఏమైనా శ్రీ దుర్గానంద్‌గారు సూరదాసును ఆ సారాంశం ఆకళింపు చేసుకొని తాదాత్మ్యంచెంది హృదయరంజకంగా అనువదించారు- మాతా ఛందస్సుతోనే హిందీ దోహాలకు అనుకరణగా చెప్పుకపోయారు. శ్రీకృష్ణుని జననం నుండి గోపికల నుండి ఎడబాటు వరకు వున్న వివిధదోహాలను అనుకర్త అందంగా తెలిగించారు. అంధుడయిన సూరదాసు అంతశ్చక్షువులను వ్యక్తపర్చిన దోహాలు తెలుగువారికి ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి.

అల్లన వెన్నుడి అడుగువచ్చును,
మెల్లన బాహువు లొత్తును.
అయ్యో! నిద్దుర అదియును పగయే
నా నిలువదు క్షణమైనను
- - -
వృథా యమున ప్రవహించును, కూ
యును
పికి. వృధ తమ్ములు, తుమ్మెదరొదలు,
మలయ, పవన ఘనసారములన్నియు
మండును ఎండలవలె వెన్నెలలు.

ఇలా అందంగా సాగిన శ్రీ దుర్గానంద్ అనుకృతిని అందరు ఆనందంగా చదువుకోవచ్చును.

ఈపదాలకు ముందు శ్రీదుర్గానంద్ వ్రాసిన 24 పుటల 'భూమిక' సాహిత్యాభిలాషులకు యెంతగానో ఉపకరిస్తుంది సూరదాస్-పోతన్నల మధ్య వున్నసామ్యాలను అలాగే క్షేత్రయ్య శ్యాగయ్య-సూరదాసుకు మధ్యవున్న అంతరాన్ని సాహిత్యకంగా ఆలోచనను ప్రేరేపించేవిధంగా చెప్పారు. ఈ భూమిక కైతె కూడా భక్తిపారవశ్యముతో- సూరదాసును అనుకర్తఅర్థం చేసుకున్న తీరులో ప్రవాహ మానముగా సాగింది.

అయితే చివరికి చింతించవలసిన అంశం ఒకటి. రాష్ట్ర సాహిత్య అకాడమీ వారు ఈ ఉత్తమ గ్రంథాన్ని అతి సాధారణంగా మామూలు పద్ధతిలో ప్రచురించారు.

అమ్జద్ రుబాయీలు

అనువాదం: శ్రీ సదాశివ ఎం.ఎ.

పు. 100 వెల రు. 1-50

ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తిలక్‌రోడ్, హైదరాబాదు.

ప్రసిద్ధ ఉర్దూ కవి అమ్జద్‌ను శ్రీ సదాశివ తమ ప్రతిభావంతమైన అనువాదంతో తెలుగు వాళ్లకు సన్నిహితం చేసిన ఈ గ్రంథాన్ని అకాడమీ ఇంత అశ్రద్ధతో ప్రచురించడం గర్హనీయం. మొదలు పుస్తకాన్ని చూచిచూడగానే పాఠకుడికి యిది బాలశిక్షా లేక రెండో తరగతి పుస్తకమా! అని అనిపిస్తుంది. అకాడమీ కూడా ఇలా అశ్రద్ధగా పుస్తకాలను ప్రచురిస్తే మిగతా ప్రకాశకుల సంగతి చెప్పనక్కర లేదు.

పుస్తక బహిరూపము ఎలావున్నా శ్రీ సదాశివగారి ఉర్దూ-తెలుగు, భాషలలోని సమపాండిత్యము ఈ అనువాదాలను సాఫీగా తీర్చిదిద్దినది. ప్రతి రుబాయీని ఉర్దూలిపితోపాటు తెలుగు లిపిలో మూలాన్ని ముందించి దాని కింద తెలుగు అనువాదం ఇవ్వడము బాగానేవుంది. ఉర్దూ లిపిలేకున్నా తెలుగు లిపిలో మూలంవున్నా సరిపోయేది- కారణము ఈ పుస్తకం కేవలము తెలుగు వాళ్ళకే ఉద్దేశించబడింది కాబట్టి.

హైదరాబాదు నగరములోనే జీవితాన్ని గడిపిన అమ్జద్ 1961మార్చి 30వరకు సజీవులయివున్నారు. ఆయన ఉర్దూలో తమ రుబాయీల ద్వారా కీర్తి ప్రతిష్టలను ఆర్జించారు. సూఫీతత్వాన్ని హృద్యముగా వెలువరించే రుబాయీలలో ఉమర్ ఖయ్యామ్ పేరు వినని వారు అరుదు. అదే పద్ధతిలో భగవంతుణ్ణి అన్యాపదేశంగా కథరకాలుగా ఊహించి జీవితతత్వాన్ని అమ్జద్ కూడా వెలువరించాడు. ఆయన రుబాయీలను శ్రీ సదాశివ శ్రమతోమూలానికి దగ్గరగా వుండేట్టు అనువదించారు.

తంతులెటు|మోగు నంగుళి తాకులేక?
వెన్నెలలు కాయు నెట్లు రేవెలుగులేక?
నీవు లేకున్న నెట్లుందు నేను మాత?
బుద్ధదుంబెట్లు పొడమునంబువులులేక?

ఈ అనువాదం ఒకరకంగా మూలానికి వ్యాయంచేస్తూ కుంటువడకుండా సాగింది. కాని ఉర్దూలోవున్న ఆఊపు ఉర్దూ భాష సొత్తు. ఆ ఊపు తెలుగులో రావాలంటే కేవలంఅనువాదంలా కాకుండా ఆధునిక కవితా పద్ధతిలో భావానువాదం చేయడము సాధ్యము కాదా? అనేది శ్రీ సదాశివ ఉర్దూ-తెలుగు కూలంకషంగావచ్చిన ఇతర కవులు ఆలోచించాలి! ఉదాహరణకి- అబ్ వోన ఖుమార్ హై నవో సాఖి హై
కైఫియ్యతే ఇమ్క్ హై నవో
ముస్తాఖి హై
తో డాఖా తో ఫూల్ మైనే
కల్ సూఖుగయా
లేకిన్ అభీ కాంటేకీ ఖటక్ బాఖీ హై

ఈ రుబాయి తెలుగు అనువాదం-
నేడు "సాఖి"లే దాకైపు గూడలేదు
ఇప్పుడు ప్రణయంబులేదు; తదీహలేదు
కంటకంబు వలని బాధ కలుగదుగాని
పూవు నిన్న|దెంచితి; వాడిపోయెనేడు

ఈ అనువాదాన్ని ఉర్దూమూలానికి పోల్చిచూసినపుడు ఉర్దూ తెలిసిన తెలుపాఠకులకు ఈ కొరత కొట్టవచ్చినట్లు కనబడుతుంది. ఉర్దూ మూలం హృదయానికి హత్తుకున్నట్లు తెలుగుఅనువాదాలు నందువల్ల హత్తుకోవు? అని ఈరుబాయిలకు ముందస్తుగా "అత్మ విషయమని" శ్రీ సదాశివ సూఫీ తత్వ దర్శనంలోని వివిధ అంశాలను చక్కగా విడమర్చి చెప్పారు. అట్లాగే మహ్మదీయ సంస్కృతి, ఇస్లాం మతం, ఉర్దూ సాహిత్యంలో కవితా ప్రక్రియల గురించి టూకీగా వీరు బోధపర్చారు.

సమర్పణ

(కవితా సంకలనం)

పు: 54 వెల: రూ. 2-00

ప్రచురణ: మెదక్ జిల్లా రచయితల సంఘము

ప్రాప్తి స్థానం: క్లాసికల్ బుక్ సెంటర్ నారాయణగూడా, హైదరాబాదు

తెలంగాణ జిల్లాలలో మారుమూలల అజ్ఞాతంగావున్న కవి స్వరాలను స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డి "గోలకొండ కవుల సంచిక" ద్వారా దేశానికి వినిపించి తెలంగాణ సాహితీ సంపదను వెలికితీశారు. ఆ తర్వాత నల్లగొండ జిల్లా రచయితల సంఘం "తొలి సంజ" అనే కవితా సంకలనాన్ని ప్రకటించింది. ఇలాగే మరికొన్ని సంస్థలు స్థానికంగా కొన్ని సంకలనాలను ప్రచురించాయి. పత్రికలు ప్రోత్సాహిస్తయని అరులు చూచుకొని కూచుపేటలు రచయితలు ప్రతి జిల్లా లో సంఘాలుగా ఏర్పడి ఇలాంటి సంపుటాలను వెలువరించడం ఆ రచయితల స్వీయ ప్రోత్సాహానికి కారణం.

1964 లో ఏర్పడిన మెదకు జిల్లా రచయితల సంఘం ఒక సంవత్సరం దాటగానే ఈ "సమర్పణ" అనే కవితా సంకలనాన్ని వెలువరించడం అత్యంత హర్షణీయం.

మెదక్ జిల్లాలో చాలా కాలంనుండి కవిత్వం వ్రాస్తున్న ప్రౌఢకవులు ఇటీవల కలాలను చింతులేయిస్తున్న యువకవులు ఈ సంకలనంలో కనపడుతున్నారు. కవిత్వాన్ని అనుభూతి అధారంతో అందమైన శిల్పంతో-భాషతో హృదయానికి హత్తుకొనిపోయేలా చెప్పే ఇద్దరు ముగ్గురు కవులతోపాటు తమ అనుభవాలకు అతర రూపమిచ్చే ప్రయత్నం చేస్తున్న యువ కవులు వున్నారు.

శ్రీ వేముగంటి నరసింహాచార్యులు "పొలము కలిమి"లో పొలాలను వర్ణిస్తూ,

"ప్రతికి ప్రతికించు నొకవింత
పాణులివ్వి
ఘంటి గుండెల దీపాలు వంటచేలు"

అని సుందర చిత్రాన్ని గీసిచూపుతున్నారు. శ్రీ ముత్యాల కార్కపురం వీరయ్య "నేస్తం"లో "మని యుండగానే గోరికట్టి పూజించడం మన హైందవుల కలవాటు" అని సహజంగా వచన కవితలో చెప్పారు శ్రీ కె. నరసింహారావు పునర్వసు"-"కొడిగట్టిన దీపం"లో

"మెదడుకు మేతవేస్తున్నాను
యుగ యుగాల గ్రంథాల దొంతరలతో
రకరకాల మానవ మమతల పంథాలను
మిళితంచేసిన మస్తిష్కంతో మనసం
చేస్తున్నా
ఆధారాలులేక అనాధనై
అలమటిస్తున్నా"

అని యువతరం అసంతృప్తిని వెలిబుచ్చారు. మరికొందరు యువకవులు ఆధునిక కవితను వాయాలని ప్రయత్నించారు. అలాంటివారిలో శ్రీ మూసా సగారి శివారెడ్డిలకరు. అయితే వచన కవిత ఎంతో జాగ్రత్తగా పద్య రచన కంటే కూడా ఎంతో శ్రమపడి ఆధునిక రీతిలో చెప్పడంకోసం ఈ కవులు ఆధునిక కవితా సంకలనాలను-కవులను చదవడం అవసరం. మారిన కవి సమయాలను,కవితాభాషను-శిల్పాన్ని అధ్యయనం చేయడం అభిలషణీయం.

ఇక ఇందులో కొందరు కవులు పద్యాలను మంచిధారతో రచించారు. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ, శ్రీ ముదిగొండ ఈశ్వరచరణ్-శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి, శ్రీ ఎ. ఎస్. జాషువా పద్యాలు హాయిగా చదివిస్తాయి.

ఈ సంకలనంలోని మిగతా కవులు శ్రీయుతులు చిరికి లక్ష్మణశాస్త్రి విజయకుమారరెడ్డి, కె వీరమల్లయ్య గౌడు, గొల్లపల్లి పట్టాభిరామశర్మ, హరిపురం వెంకటరామయ్య, భోనగిరి నారాయణరెడ్డి బమ్మ వేంకటేశ్వర గుప్త, మతం సిద్ధివీరయ్య, సముదాల వెంకటాచార్యులు, సంగమేశ్వర 'సంగం', ఎం. దేవీప్రసాద్, వేముగంటి సీతారామాచార్యులు, దోర్బల వేంకటరాజశర్మ, డి. గోపాలకృష్ణ, సేడిది విశ్వనాథం, డి. నరసింహాచార్యుడు 'మరీచి' శిరుసగండ్ల శ్రీనివాసాచార్యులు, దోర్బల విశ్వనాథశర్మ, వెల్దుర్తి మాడిశ్యరావు, కె. టి. నరసింహారెడ్డి, అష్టకాల నరసింహరామశర్మ, వెన్నా వీరారెడ్డి, ఎలుగూరి చంద్రప్ప, మరింగంటి సీతారామాచార్యులు, కిడాంబి నరసింహాచార్యులు, గుమ్మనగారి లక్ష్మీనృసింహశర్మ, పండిత రాచవీరదేవర, పల్బరాజు గోవిందరావు, ముడుంబ రంగ కృష్ణమాచార్యులు వున్నారు.

రెండో హోదాకావాలని శ్రీ మురార్జీదేశాయి పేచీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

ప్రధాని తర్వాత తనకు రెండవ హోదా కల్పిస్తేతప్ప తాను కేంద్ర పరిపాలనా సంస్కరణల సంఘము అధ్యక్షుడుగా పనిచేయబోనని శ్రీ మురార్జీదేశాయి పేచీపెడుతున్నట్లు తెలుస్తున్నది.

తన క్లెయింను వివరిస్తూ శ్రీ దేశాయి కేంద్ర హోం మంత్రి శ్రీ నందాకు లేఖ వ్రాశారట కూడా.

పరిపాలనా సంస్కరణల సంఘము అధ్యక్షుడుగా తాను కేంద్రకాబినెట్ మంత్రులను, ముఖ్యమంత్రులను పిలిపించి సమావేశపరిచి సమాలోచించాల్సి ఉంటుందికాబట్టి తనకు ప్రధాని తర్వాత రెండోహోదా లేకుంటే తన బాధ్యతా నిర్వహణకు వీలుకుదరదని శ్రీ దేశాయి వాదిస్తున్నారు

అధికారులు ఈక్లెయింను విచారించి శ్రీ దేశాయి కోరినట్లు రెండోహోదా కల్పించడం సాధ్యపడదని తెలియ జేశారట కూడా.

పాకిస్తాన్‌లోని ప్రతిపక్షాల సమావేశాలు

చర్చా వివరాలు

ప్రచురించరాదని నిషేధం

లాహోర్, ఫిబ్రవరి 6

నిన్న ఇచ్చట ప్రాధాన్యమైన పాకిస్తాన్‌లోని ప్రతి పక్షాల సభా వివరాలు ప్రచురించగూడదని పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ఆంక్షల విధించింది. నిన్నటి ఈ సమావేశములో ఇద్దరు ప్రతిపక్ష నాయకులు భారత దేశములో తాష్కెంట్ లోపాకిస్తాన్ ఒప్పందాన్ని చేసుకొనడాన్ని విమర్శించారు. ఈ సభలకు 700 లకు పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు; ఈ సభలను జరుపుతున్న ప్రతిపక్షాలుఅవామీలీగ్ నిజామె ఇస్లాం, జమయత్ ఇస్లామ్ కౌన్సిల్ ఆఫ్ ముస్లింలీగ్ (అధికారపక్షంనుండి విడిపడినది).



హైదరాబాద్-ఎ

మంగళవారం, ఫిబ్రవరి 8

405.4 మీ(741 కిలో సైకిళ్ళు)

ఉ: 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-0 తె-వా, 7-15 ప్రాంతీయ 7-30 వయోలిన్ నిలయ విద్యాంసుడు 7-45 చాగ్ చర్చ ఉదాహరణాత్మక కార్యక్రమము, 8-00 అం-వా 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడ వరె

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-01 సుగం సంగీత: 2-10 ఉ-వా, 2-20 హీరాబాయ్ బరోడేకర్ 2-30 పైస్కూళ్ళకు ఆంగ్లంలో.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వరె, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 రేడియో వార్తావాహిని 7-45 అభ్యుదయ మార్గము ఆహార పదార్థాల ఉత్పత్తిలో అభివృద్ధి వాడకములో పొదుపు టి. వి. రెడ్డితో పరిచయం 7-55 విరామ సంగీతం. 8-00 మీరు కోరిన పాటలు, 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-40 బడేగులాం అలీ ఖాన్ 8-55 టాపిక్‌ఫర్ టుడే 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 విజయవాడ వరె, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 2-10 వయోలిన్, నిలయ విద్వాంసుడు 2-30 హైదరాబాదు ఎ వరె.

60.12 మీ (4990 కిలోసైకిళ్ళు)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వరె. 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వరె, 8-30 వయోలిన్ నిలయ విద్వాంసుడు 8-55 హైదరాబాదు ఎ వరె, 9-15 ఫోకస్ 9-30 హైదరాబాదు ఎ వరె, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

246.9 మీ (1220 కిలోసైకిళ్ళు)

వివిధ భారతి

విజయవాడ

357.1 (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ 7-30 సంగీత శిక్షణ, 7-45 వీణ: నిలయ విద్వాంసుడు 9 00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఎ. వి. ఎస్. కృష్ణారావు.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05గానమధ12-15 వార్తలు-వ్యాఖ్యలు12-30 కార్మికులకార్యక్రమము 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా.

5-30స్థానిక ప్రకటనలు 5-35లలిత సంగీతం 5-45 పురాణ కాలక్షేపం 6-00 అం-వా, 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 రేడియో వార్తావాహిని 7-45 చిత్రతరంగిణి 8-00 ఉభయకుశలోపరి 8-15 సమయోచిత పుకార్ 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-45 విరామ సంగీతం, 8-55 టాపిక్‌ఫర్ టుడే 9-00 అం-వా, 9-15 ఫోకస్ 9-25 విరామ సంగీతము, 9 30 హరికథ అనుముల విశ్వనాథ భాగవతర్ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

×....

ప్రధాని ప్రసంగించిన సభలో తొక్కిసలాటలో 12మందిమృతి

మరో 28మంది స్పృహ కోల్పోయిన స్థితి

టినేసుకియా (అస్సాం),

ఫిబ్రవరి 6

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గతరాత్రి ఇక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగించిన సందర్భంగా హాజరయిన లక్షలాది ప్రజలు ఒక సన్నని ఇరుకుదారిగుండా తిరిగి వెళ్ళుతున్నప్పుడు ఏర్పడినతొక్కిసలాటలో 12మంది చనిపోయారు.

తొక్కిసలాటలో అసలు 40మంది స్పృహ కోల్పోయారు. తరువాత వారిలో 12మంది చనిపోయారు.

ఈబహిరంగసభకు లక్షమందికిపైగా జనం హాజరయ్యారని అధికారులు అంచనావేశారు.

ఈ సంఘటనపట్ల న్యాయవిచారణ జరిపించాలని అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

17వ సంయుక్త వారం

అనుపమానమైన అనుమానాస్పదము లలో నిండిన చిత్రం.

ఎన్. ఎన్. సిప్పీ వారి.

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే

సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

ప్రకాష్ గుల్బర్గా — అమర్ చాయా జాల్నా

శారద-నాందేడ్

— విజయ రిలీజ్

నేడే చూడండి:

ఎన్నడూచూడని అత్యద్భుతమల్ల యుద్ధ దృశ్యాలుగల చిత్రం.

కె. ఆర్. ఫిలిమ్స్:

రుస్తుమే-హింద్

తా॥ దారాసింగ్, ముంతాజ్, కె. యన్. సింగ్, శ్యామ్‌కుమార్, మోహన్ చోటి, మారుతి, హెలెన్.

దర్శకత్వం: కేదార్ కపూర్

సంగీతం: హన్సరాజ్ బెహల్

రాయల్ - హైదరాబాద్

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

ఎలిజబెత్ రాణి ఇండియా పర్యటన 8-రీళ్ళు టెక్నికలర్‌లోను మరియు కీ॥శే॥ లాల్ బహదూర్ శాస్త్రి అంతిమయాత్రా దృశ్యముల వార్తా చిత్రం మనోహర్ టాకీస్‌లో ప్రదర్శించబడుచున్న వి.

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి!

మైనాగాళ్ళకు మైనాగాడు

కమల్ — హైదరాబాద్

రాజేశ్వర్ — సికింద్రాబాద్

ఆటలు. 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్-వరంగల్

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్ అనిల్ ప్రకాష్ ఎంటర్ ప్రైజెస్

-విడుదల పవయుగ

11వ సంయుక్త వారం

నేడే చూడండి!



జమీందార్

సాగర్ — హైదరాబాద్

అంజలి — సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

10వ సంయుక్త వారం



ప్రభాత్ (హైదరాబాద్)

ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 8 ఆటలు: 1-45, 5-45, 9-80

శ్రీ కిష్ణమహాల్-నాగార్జునసాగర్

-ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయము కాక పిసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొందితము జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరిస్‌రోడ్, మనోహర్‌టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన్®

avedan analgesic tablets with APAP

अवेदन analgesic tablets with APAP

అద్భుతమగు 'ఎపెప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును

అవెదన్ అద్భుతమైనది. దీనిని వాడి చూడండి. తల నొప్పి, పంటి బాటు, నడ్డి నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ మరియు బాధగానుండు రోజులలోను శీఘ్రమైన, చాలా సేపువుండే నివారణకు అవెదన్ స్క్విబ్ వారిచే తయారైన బడినది.

అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతమగు ఎపెప్‌తో సురక్షితముగా, శీఘ్రముగా, ప్రభావముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి తయారు చేయబడినది.

అవెదన్ నిరపాయమైనది, ప్రభావమైనది, అలవాటు అవనిది, తక్షణము స్వీకరించుటకు వీలైన బాధ నివారిణి.

మోతాదు 1-2 బిళ్ళలు

బిళ్ళకు ఇంచుమించు 8 పైసలు మాత్రమే!

అవెదన్®

సారాభాయ్ కెమికల్స్

నిమిషాలలో పనిచేయును- విశ్రాంతి గంటల కొలది వుంచును!

®ఇ. ఎం. పి. పి. వారి రిజిస్టర్డు ట్రేడ్ మార్కు. దీని నకలుగా నిందుపరచిన కేవలం ఎస్ క్విబ్ వారి పేరు మాత్రమే.

TTT SQUIBB®

కరిగిరి కుష్ఠువ్యాధి పరిశోధన కేంద్రం

ఇండియాకు వెలుపలెలా ఎంత దూరమో, అయితే కరిగిరిలో ఉన్న కుష్ఠువ్యాధి పరిశోధనకేంద్రం పూర్వ, పశ్చిమార్ధగోళాలలోఉన్న ఈ రెండు దేశాలమధ్య వారధివంటిది.

ఒకదశాబ్దంక్రితం కరిగిరి అనామకమైన ఒక కుగ్రామం. ఇది వేలూరుకు పదిమైళ్ళ దూరంలోఉన్నది. ఈప్రాంతమంతా ఒక ఊసరక్షేత్రం. ధూళి దూసరిత ప్రాంతం, ప్రయాణ సౌకర్యాలులేని మారుమూల గ్రామం.

ఇప్పటికీ, అది ఊసరక్షేత్రమే. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఒకవిషయంలోమాత్రం ఎంతో వ్యత్యాసం కనపడుతుంది. నేడక్కడ కుష్ఠువ్యాధి పరిశోధన ముమ్మరంగా కొనసాగుతున్నది. ఈ దారుణవ్యాధిని గురించి తెలుసుకోటానికి, పరిశోధించటానికి దేశదేశాలనుంచి వైద్యశాస్త్రజ్ఞులు కరిగిరికేంద్రానికి వస్తున్నారు ఈ కేంద్రంపేరు ఫీఫిలిక్ లెప్రసీరిసర్చి శానిటోరియమ్ (ఎస్. ఎల్. ఆర్. ఎస్.) 250 ఎకరాలస్థలంలో ఈ సంస్థ నిర్మాణం జరిగింది ప్రాంతీయ ప్రాతిపదికపై ఇక్కడ కుష్ఠువ్యాధి పరిశోధన జరుగుతున్నది. ఈ పరిశోధన ఫలితాలుమొత్తం దేశానికీ, విదేశాలకు కూడా ఉపయోగిస్తాయి.

ఈ కేంద్రం పదేళ్ళక్రితం మూడు లక్ష్యాలతో ప్రారంభమైంది. కుష్ఠువ్యాధి కారణాల పరిశోధన, వ్యాధి చికిత్సావిధులను మెరుగుపరచటం సుసమన్విత లోదనా కార్యక్రమాన్ని రూపొందించటం, సాధారణ వైద్యవిద్యలో కుష్ఠు వైద్యాన్నికూడా చొప్పించటం దీని లక్ష్యాలు.

కుష్ఠురోగం ప్రపంచ వ్యాప్తమయినది. మొత్తం ప్రపంచంలో కోటి 50 లక్షలమంది దాకా కుష్ఠు రోగులు ఉన్నారు. ఒక్క ఇండియాలోనే 20 లక్షలమంది ఉన్నారు ఇటీవలి వరకూ ఈ వ్యాధిగురించి అట్టే తెలియదు. ఈ వ్యాధిగురించి తెలియకపోవటంవల్ల ఇది బాగా విస్తరించటం జరిగింది.

1950 ప్రాంతంలో లండన్‌లోని కుష్ఠురోగుల సేవాసంఘంవారూ, అమెరికాలోని కుష్ఠురోగుల సేవాసంఘాల (ఏ. ఎల్. ఎం.) వారూ పరిశోధన వైద్యుల శిక్షణనిమిత్తం దక్షిణ ఇండియాలో ఒకకేంద్రం స్థాపించాలని నిర్ణయించారు. సాధారణ వైద్య కార్యక్రమంలో ఒక భాగముగా ఉన్నప్పుడే కుష్ఠువ్యాధికి వైద్యం ఫలిస్తుందని స్పష్టంగా గుర్తించటం జరిగింది.

వేలూరుక్రిస్టియన్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రికి అందుబాటులోఉండేట్టుగా కరిగిరిలో ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి కారణం కూడా అదే.

ఈ కేంద్రభవనాల నిర్మాణానికి, పరికరాల కొనుగోలుకుగాను ఏ.ఎల్. ఎం. వారు 5,50,000 రూపాయలు విరాళంగా ఇచ్చారు ఆ విధముగా 1958లో ఫీఫిలిక్ లెప్రసీ రీసెర్చి శానటోరియమ్ అవతరించింది.

ఈ శానటోరియమ్‌లో జరిగే కుష్ఠు వ్యాధిచికిత్సలో ఒకవిశేషం ఒకేచోట రోగికి కావలసిన అన్ని రకాల వైద్యాలు లభిస్తాయి. పేషాలజిస్టు రోగానికి చికిత్సచేస్తాడు. నేత్రవైద్యుడు కళ్ళకు చికిత్స చేస్తాడు. ప్లాస్టిక్ సర్జన్ ముఖంమీది వైకల్యాలను సరిచేస్తాడు. చర్మనిపుణుడు రోగి చర్మంలోపాలను పరిశీలించి చికిత్స చేస్తారు.

తళ్ళితంగాకుష్ఠువ్యాధిచికిత్ససాధారణ వైద్యశాస్త్రంలో భాగంఅయింది ఒకప్పుడు సాధారణ వైద్యశాస్త్రముతో సంబంధంలేని ఈ కుష్ఠువ్యాధి చికిత్సలో నేడు సర్జను, ఫిజియషీయను, పేషాలజిస్టు, బయోకెమిస్టు చేయి చేయి కలిపి పనిచేస్తున్నారు.

ఇంతేకాకుండా కరిగిరి కేంద్రము మరొక సరికొత్త కార్యక్రమం ప్రారంభించింది. వైద్యులప్రయోగాలు చికిత్స, వ్యాధినిరోధం, రోగుల పునరావాస కార్యక్రమంకింద గ్రామాలకు వెళ్ళి పరిశీలనలు జరుపుతారు. గుడియాత్తం తాలూకాలో (480 చదరపు మైళ్ళ విస్తీర్ణం, 8,50,000 జనాభా) ప్రస్తుతము ఈ కార్యక్రమం అమలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో స్వీడిష్ రెడ్‌క్రాస్ సంస్థ సహకరిస్తున్నది.

ఇందుకుగాను 1957లో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. దేశములో వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన వైద్యకార్యకర్తలు ఇందు శిక్షణ పొందుతారు. ఇంకా ప్రపంచ ఆరోగ్య సంస్థ. అమెరికన్ కుష్ఠురోగులసహాయ సంస్థలు, లండన్‌లోని కుష్ఠురోగుల సహాయసంస్థ: తదితర 30 దేశాల కార్యకర్తలు వచ్చి ఇక్కడ శిక్షణ పొందుతున్నారు.

ఈ కార్యక్రమం ఫలితంగా ఇండియాలోనూ, తదితర దేశాలలోనూ కుష్ఠువ్యాధిచికిత్సలో విప్లవాత్మకమయిన మార్పులు వచ్చాయి.

వెనిజుయెలా (దక్షిణ అమెరికా ఖండం)లోని అఖిల అమెరికన్ ఆరోగ్య సంస్థవారు కుష్ఠురోగులకోసం, కుష్ఠువ్యాధి చికిత్సచేసేవారికోసం ఒకశిక్షణ కార్యక్రమము ప్రారంభించారు. యీ కార్యక్రమము ఆర్గనయిజరు కొన్ని సంవత్సరాలక్రితం కరిగిరి కేంద్రంలో శిక్షణ పొందివెళ్ళారు.

ఇథియోపియాలో కుష్ఠు వ్యాధి చికిత్సకు, వ్యాధి నిరోధానికి అఖిల ఆఫ్రికన్ శిక్షణ కేంద్రం ఒకదాన్ని ఈసంస్థలన్నీ ఎస్. ఎల్. ఆర్. ఎస్. సంస్థ నమూనాలోనే నిర్మాణమయినాయి. కరిగిరి శానటోరియం ఘనతకు ఇవి తార్కాణం.

కరిగిరి శానటోరియంలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. వీటి ఫలితంగా కుష్ఠు రోగులందరికీ పనికివచ్చే ఒక అమూల్యసాధనాన్ని రూపొందించారు. కుష్ఠురోగులు సాధిగా నడవలేకపోవటంవల్ల పాదాలలో వ్రణాలు లేస్తుంటాయి. దీని నివారణకు ఒక ప్రత్యేకమయిన స్పాంజిరబ్బరు(మైక్రోసెల్యులర్ రబ్బర్)తో పాదరక్షలు తయారుచేశారు. ఈబోళ్ళు వాడకము వల్ల కుష్ఠురోగుల పాదాలలో వ్రణాలు లేవటం ఆగిపోతాయి.

ఈరబ్బరును పారలు, పలుగులు, తదితర వడంగి సాధనాల పిడులకు తొడగటంవల్ల కుష్ఠురోగులు వాటితో బాగా పనులు నేర్చుకొని చాలాసేపు పని చేయగలుగుతున్నారు.

ఈశానటోరియం మరొక ముఖ్య లక్ష్యం కుష్ఠురోగులకు పనులు కల్పించటం, కుష్ఠురోగం చాలవరకు మానసిక బలహీనతకు తావిస్తుంది. తమ పనులు తాము నిర్విఘ్నముగా చేసుకొనేట్లు కుష్ఠురోగులను ప్రోత్సహించటము ఎంతయినా అవసరం. ఈవ్యాధివల్ల అనివార్యమయిన కొద్దిమందికి ఈ కేంద్రంవారు చాపల్లల్లటం, చెప్పులు కుట్టటంవంటి కుటీర పరిశ్రమలలో వృత్తులు కల్పిస్తున్నారు.

పరిశోధన కృషికి, శానటోరియములో 180 పడకలకు, సుమారు 7,600 మంది అవుటు పేషంట్లు చికిత్సకుగాను ఏ. యల్. యం. ఏటా 2లక్షల రూపాయలు సహాయం చేస్తున్నది. ఏ. యల్. యం. కుష్ఠురోగుల సేవాసంఘం రాష్ట్ర ప్రభుత్వం ఈ శానటోరియంకుసహాయం చేస్తున్నాయి.

శానటోరియం సూపరింటెండెంట్ డా॥ సి-కె. జాబ్ కుష్ఠు వ్యాధిని. అవిటితనం రాకుండా పూర్తిగా నయం చేయవచ్చునని నొక్కి వక్కాణించారు ఇది వంశ పారంపర్యంగావచ్చే జబ్బు కాదు సూక్ష్మ క్రిములద్వారా ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుంది కుష్ఠువ్యాధులలో 85 శాతందాకా అంటువ్యాధికాదు ముందుగాకనిపెట్టి సరయిన చికిత్సచేసినట్లయితేఈవ్యాధిని పూర్తిగా బాగు చేయవచ్చు.

డా॥ జాబ్ 1964లో రాకిఫెలర్ గ్రాంటుతోఅమెరికా వెళ్ళారు. ఈయన అమెరికాలో ఆస్పత్రులు, పేషాలజీ ఇన్‌స్టిట్యూషనులు సందర్శించి కరిగిరి కుష్ఠు పరిశోధన కేంద్రము గురించి అక్కడివారితో చర్చించారు, గత సంవత్సరం వాషింగ్‌టన్‌లో జరిగిన కుష్ఠు పరిశోధన గోష్ఠిలో ఒకపత్రం సమర్పించారు. లియొనార్డువుడ్ మెమోరియల్ వారు ఈ గోష్ఠి ఏర్పాటు చేశారు.

ఈ లియొనార్డు మెమోరియల్ వాషింగ్‌టన్‌లోనిసాయుధదళాల నిరిపేషాలజీ ఇన్‌స్టిట్యూట్ కుష్ఠు వ్యాధి గురించి విస్తృత పరిశోధనలు జరుపుతున్నాయని డా॥ జాబ్ చెప్పారు. "ఇది మానవ జాతికి జరిగే గొప్పసేవ. ఇక్కడి మాలాంటి వారికి ఈ కృషి గొప్ప ఉత్తేజం కలిగిస్తుంది" అన్నారాయన.

. ఎ. ఎం. రాజా

ఆయుర్వేద, యునానీ, హోమ్యోపతీ వైద్య డిప్లొమాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 6

హైదరాబాదు భారతీయ వైద్య వ్యవస్థ నిర్వహించిన ఆయుర్వేద, యునానీ, హోమ్యోపతి పరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి డిప్లొమాలను ముఖ్యమంత్రి ప్రసాదిస్తారు. ఈ స్నాతకోత్సవం మార్చి 17వ తేదీ సాయంత్రం 3-30లకు జరుగుతుంది. స్వయంగా వచ్చి డిప్లొమాలు గైకొనదలిచినవారు ఈ నెలాఖరులోగా మోతీగల్లీలోని భారతీయ వైద్యవిద్యావ్యవస్థ కార్యదర్శికిదరఖాస్తులు పంపుకోవాలి. 1954 తర్వాత నుండి ఈ పరీక్షలు చదివినవారికి ఈ స్నాతకోత్సవంలో డిప్లొమాలు ప్రసాదిస్తారు.

ఉత్తర ప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి

లక్ష్యాల సాధనలో విఫలత

లక్నో, ఫిబ్ర 6

ఉత్తర ప్రదేశ్‌లో తృతీయ ప్రణాళికా కాలములో వ్యవసాయోత్పత్తి అనుకున్న దానికంటే తక్కువ దిగుబడి అయిందని 1966-1967కై నిర్దేశించబడిన అత్యవసర డ్రాఫ్టు ప్రణాళిక వెల్లడిస్తున్నది.

తృతీయ ప్రణాళికా కాలములో 47.5 లక్షల టన్నులు అదనముగా ఉత్పత్తి అవుతాయని అంచనా వేయటము జరిగింది. తీరా ప్రణాళికాకాలం అంతమయ్యే సరికి 28.18లక్షలటన్నుల వంట మాత్రమే అదనముగా పండించడము జరిగిందని తేలింది. అంటే ప్రణాళిక ఆశించిన 182.86 లక్షల టన్నుల్లో లక్ష్యించింది 152లక్షలటన్నులుమాత్రమే.

తృతీయ ప్రణాళిక ననుసరించి వ్యవసాయోత్పత్తికి కేటాయించబడిన 22-69 కోట్ల రూపాయల్లో రాష్ట్ర ప్రభుత్వం 31-88కోట్ల రూపాయలను వ్యయం చేసింది. అంటే ప్రణాళిక మంజూరు చేసిన ధనంలో 96 శాతాన్ని మాత్రమే వినియోగించుకోవటం జరిగింది.

చతుర్థ ప్రణాళికా కాలములో 45.50 లక్షటన్నుల ఆహారధాన్యాల అదనపు ఉత్పత్తిని సాధించటానికి పథకాలు తయారు చేయబడ్డాయి చతుర్థ ప్రణాళికాకాలంలోని ప్రథమ సంవత్సరంలో మొత్తం 19-92లక్షల టన్నుల ఉత్పత్తి సాధించ గలమని ప్రభుత్వము భావిస్తున్నది.

1966-67కుగాను నిర్దేశించబడిన ఉత్తర ప్రదేశ్ అత్యవసర ప్రణాళికను ప్రణాళికా సంఘం ఆమోదించింది. అయితే డ్రాఫ్టు ప్రణాళిక కోరిన 161 కోట్ల వ్యయాన్ని 184కోట్లకు తగ్గిస్తూ మంజూరు చేయటం జరిగింది.

మొత్తం 27 కోట్ల రూపాయలను తగ్గించటమంటే ప్రణాళికా లక్ష్యము అనుకున్నట్లు నెరవేరుతుందాఅనే అనుమానం రావొచ్చు. కానిఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తాము ఉత్సాహముతో ప్రారంభించ దలచుకున్న వ్యవసాయాభివృద్ధి పథకాలు ఏ పరిస్థితుల్లో నైనా సరే ఆగిపోవటం జరగదని అనిపాటి లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వము తీవ్రంగాకృషిచేస్తుందని తెలియపరుస్తున్నది. ఈ విషయంలో అదనముగా ఋణాలు పొందడానికి గూడా ప్రభుత్వం సంకల్పించింది.

ఈ వ్యవసాయ పథకాలు ప్రజల ప్రణాళికలని స్వవ్యవసాయదారులు తమ సొంత ఖర్చుతో పంటపొలాలకు తోటలకు నీటి సౌకర్యాలు కల్గించుకొని అధిక ఉత్పత్తికి తోడ్పడటం వారి కర్తవ్యమని అయితే వ్యవసాయపరికరాలు విద్యుత్ సౌకర్యాలు, నీటి పంపులు, ఎరువులు, గింజలు సరఫరాచేసే విషయములో ప్రభుత్వం రైతులకేప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వము తెలియపరుస్తున్నది.

కొత్తగా నియమించ దలచుకున్న సిబ్బంది సంఖ్యను తగ్గించటముతోనూ, మరి ఇతర ఖర్చులు, వ్యయాల్ని కుదించుకోవటంతోనూ ప్రణాళిక సంఘము వారు కేటాయించిన ధనంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యాన్ని సాధించటానికి పూనుకున్నది.

1964-65లో చూపిన ఉత్సాహం, దీనికొనసాగితేఅవత్సరంలాగే 1966-67లో గూడా ప్రభుత్వం తన ఆశయాన్ని సిద్ధించుకోగలదని పరిశీలకులు భావిస్తున్నారు. (యు పి.యస్)

మాజీ ఎన్.సి.సి. ఆఫీసరుకు శిక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

మచిలీపట్నంలో 1962-63 లో జాతీయ విద్యార్థి సైనిక దళములో (ఎన్.సి.సి.) ఆఫీసరుగా పనిచేసిన మహమ్మద్ మజ్లూర్‌ఖాన్‌కు హైదరాబాద్‌లోని స్పెషల్ జడ్జి 1947వసంవత్సరపు రెండోచట్టంలోని (5) (1) (సి) సెక్షన్ కింద ఒకసంవత్సరం కఠినశిక్ష, భారత శిక్షాస్మృతిలోని 409సెక్షన్ కింద ఒకసంవత్సరం కఠినశిక్ష, 200రూపాయలుజులానా, జుల్మానా చెల్లించకపోతే ఆరునెలలు కఠినశిక్ష విధించారు.

ఎన్.సి.సి. 9 ఆంధ్రబెటాలియన్‌కు ఆఫీసర్ కమాండింగ్‌గా పనిచేస్తూ నిందితుడు. 1962డిసెంబరు 27 నుంచి 1963జనవరి 9వరకు మల్లా పోలులో ఒక ఎన్.సి.సి శిబిరం నిర్వహించాడు ఆ సందర్భంలో ఈయన మచిలీపట్నం నుంచి గుడివాడనుంచి వంటవాళ్ళను పిలిపించాడు. మచిలీపట్నం నుంచి వచ్చిన వంటవాళ్లు 1962 డిసెంబరు 27నుంచి 1963 జనవరి 3 వరకు పనిచేశారు. గుడివాడనుంచి వచ్చిన వంటవాళ్లు 1963 జనవరి 4 నుంచి 1963 జనవరి 9 వరకు పని చేశారు. ఈ వంటవాళ్ళందరికీ కలిసి ఈయన రూ.278జీతముగా ఇచ్చారు. అయితే గుడివాడనుంచి వచ్చిన వంటవాళ్ళకు ఈకాలానికంతకూ రూ.462 యిచ్చినట్టుగా ఈయన లెక్కలలో చూపించాడు. ఆ విధముగా ఈయన రూ 184 ప్రభుత్వద్రవ్యాన్ని అపహరించారు

ప్రత్యేక పోలీసు సంస్థ కాలూకు హైదరాబాదు విభాగంవారు ఈ కేసు దర్యాప్తుచేశారు.

నాగసమస్య

షిల్లాంగు, ఫిబ్రవరి 6

ఇటీవలి నాగవిద్రోహులదారుణ సాయుధచర్యలు నాగసమస్యను పరిష్కరించటానికి మరింత అవరోధాన్నే కలిగించాయి. భారత పోలీసు దళానికి - నాగ విద్రోహులకు మధ్య తీవ్రమైన సంఘర్షణ జరిగింది. ఇటు ముగ్గురుపోలీసులూ, అటు పదిమంది నాగవిద్రోహులూ హతులయ్యారు.

శాంతి సంస్థాపనకు శాంతి సంఘమూ, అస్సాం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ చాలిహాలు చేస్తున్న ఘనతరమైన కృషిని, నాగవిద్రోహులు తమ అమానుష చర్యలతో భగ్నంచేస్తుంటే, నాగభూమిలో శాంతివాతావరణ మెలా ఏర్పడుతుందని ప్రజల హృదయాలలో సందేహాలు ఏర్పడటం నిజమేమరి.

శాంతి-సమరం

ఈ నాగ సమస్యకు కారకులైన నాగుల్లోనేరు రెండువర్గాలుయేర్పడ్డాయి. ఒకరేమోనాగభూమిలోశాంతిని శాంతియతంగా పొందాలనేవారు రెండవవారేమో, సంఘర్షణలతో, పోరాటంతో నాగభూమిని ఒక ప్రత్యేక పరిపత్తిగల స్వతంత్ర దేశంగావించాలనే హింసావాదులు.

అహింసావాదులైన మొదటి వారు, శాంతి సంఘం ఛాయల్లో భారతప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు; హింసావాదులు ఇటీవలే భారత పోలీసు చౌకీపై దాడిసల్పి వారి దుర్మార్గాన్ని మరొకసారి ఋజువు చేసుకున్నారు.

పరిస్థితుల్ని పరిశీలించాలనే వారెవరైనాసరేముందు నాగప్రాంతాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవటం అవసరం. తర్వాత చుట్టూ సరిహద్దులలోరక్షణ, శరణార్థులకుఇదివరకటికంటే ఎక్కువ కట్టుదిట్టాలు చేయబడ్డాయి.

నాగా ప్రాంతాన్నొకసారి పరికిస్తే, ఇటు నాగభూమినుండి అటు తూర్పుపాకిస్తాన్‌లోకి చొచ్చుకొనిపోయిన అడవులు, కొండలు, కీకారణ్యాలు కన్పించుతాయి. ఈ అడవుల గుండానే జనరల్ కైటోసీమా తనను ఆహ్వానించిన తూర్పు పాకిస్తానులోకి పారిపోయాడు.

(హింసావాదులైన నాగ విద్రోహులు బర్మా హద్దులగుండా పారిపో ప్రయత్నించి శృంగభంగాన్ని పొందటం ఇదివరలో జరిగింది)

అభివృద్ధి కార్యక్రమాలు

శాంతి సంఘం వారు చేస్తున్న ఘనతరమైన కృషితో నాగవిద్రోహులు చాలా మటుకు బలముడిగిపోయారు. భారతప్రభుత్వం నాగుల్ని, నాగప్రాంతాన్ని అభివృద్ధి పరచటానికై చేసిన, చేస్తున్న అవిరళ కృషి, పథకాలు, ప్రణాళికలు నాగుల్ని ఆకర్షించాయి; భారత ప్రభుత్వంపై ఆ ప్రజలకు ఓ విధమైన నమ్మిక ఏర్పడింది. అంతటితో దాగవిద్రోహులు తమ వారికే దూరమై ఏకాకులైపోయారు. అంతకు ముందు తమను సమర్థించిన వారే, ఇప్పుడు సానుభూతిని గూడా చూపరని గ్రహించారు.

ఇక వాళ్ళకు ఒకటే ఒక్క మార్గం కన్పించింది. తమను ఆదరించటానికి సిద్ధంగావున్న తూర్పు పాకిస్తానులోకి ఏదో విధంగా పారిపోవటం.

పాకిస్తాన్ రహస్యంగా అందించిన తుపాకుల్ని, మరతుపాకుల్ని ధరించి కీకారణ్యాల్లో పయనిస్తూ, తూర్పు పాకిస్తానులోకి దూసుకుపోవటానికి యత్నిస్తున్నారు. ఈ వారం జరిగిన సంఘటన అటువంటిదే, తూర్పు పాకిస్తానులోకి దూసుకుపోటానికి ప్రయత్నించిన నాగవిద్రోహులు అడ్డునిలచిన భారత పోలీసులోతలపడ్డారు. ఫలితం వారికి ఆశాభంగమే కల్గింది.

ఈ విషయంలో, సరిహద్దుల్ని అప్రమత్తులై జాగరూకతతో కాపాడుతున్న పోలీసుగస్తీదళాన్ని అభినందించితీరాలి. నాగవిద్రోహులు పారిపోవటానికిచేసిన తీవ్ర ప్రయత్నాన్ని వారు విఫలంచేశారు. హింసాకాండకు తలపడినవారికి ఎదురునిలచి శౌర్యసాహసాల్ని ప్రదర్శించారు. ఇక ఈ నాగవిద్రోహులు నేడు అస్సాంమండలంలోని మికిర్ ప్రాంతంనుంచి వెనుదగ్గి, దట్టమైన అడవుల్లో చీకట్లో తారాడుతున్నారు.

నాగవిద్రోహులు ఈ విధంగా హింసకుపూనుకోవటంగాని, తెగబడటానికిగాని కారణం వారి మనసులపై విదేశీయాంత్రికుల ప్రభావం చాలావరకు ఉంది; భారతప్రభుత్వ ఆదర్శాల్నిగురించి, ఆశయాల్ని గూర్చి వ్యతిరేకార్థాలతో భాష్యం చెప్పి, వారిమనసును తెల్లవారు విరచారు ఈ నాగులు (పూర్వం ఎప్పుడో మహాభారతకాలములో మణిపుర (వసక్తిమినా) స్వాతంత్ర్యం రాకముందు విశిష్టతగల వారేంకారు, బరువు బాధ్యతనేది తేక, పాలనక్రిందకురాక, అడవుల్లో తిరుగుతూ, కొండల్లో నివసిస్తూ గడిపిన వాళ్ళు భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినపుడుమాత్రం వారికి తామూ భారతీయులమని, స్వతంత్రులమయ్యామని తెలిసింది. కాని అటు దుర్బోధలను చెవి ఆలించటంతో వారు పూర్తిగా మారిపోయ్యారు.

ఇక అస్సాంకు నాగులకు తరతరాల సంబంధముంది; అందువలన అస్సాం హాయిగా సుఖంగా నిదురించాలంటే ఈనాడు సమస్య పరిష్కారంగావటం ముఖ్యం. నాగులకు ప్రత్యేక భావపుందంటే చాలా మందికి ఆశ్చర్యమే వేస్తుంది. అయితే వారు చాలామటుకు సగం వచ్చిరానీ అస్సాం భాషలోనే వ్యవహరిస్తుంటారు. ఎప్పుడో, శతాబ్దాల క్రితం. అస్సాం రాకుమారుడెవరో నాగులకు నివాసమైన ఆ అడవుల్లో తలదాచుకున్నాడట; నాటినుంచి వారికి అస్సామీస్ భాష అలవడిందట.

నాగ సమస్య అనేది అసలు శాంతి భద్రతల గూర్చిన సమస్య గాదు. ఈ విషయంలో భారత ప్రభుత్వం నేడు చూపుతున్న శ్రద్ధనే ఒక దశాబ్దం క్రితం చూపినట్లయితే, నాగ విద్రోహులు చెలరేగేవారుకారు; నాగ సమస్య ఇంత ప్రాముఖ్యాన్ని పొందేదీగాదు.

(యు. పి. ఎస్.)

మండే తారలు

మాస్కో, ఫిబ్రవరి 6

విశ్వ రహస్యాలను పరిశీలించడం కొరకు, క్రిమియాలోని ఖగోళ పరిశీలక కేంద్రం, యూరప్‌లోకెల్లా పెద్దదయిన దూర దర్శినిని ఉపయోగిస్తోంది. ఈ దూరదర్శినితో పరిశీలించవలసే అత్యంత ఆసక్తిదాయకమైన విషయం, మండే తారలు. మంటలు రేగినప్పుడే తారలశాంతి ఒక్కనిమిషంలో 10-11 రెట్లు యెక్కువ అవుతుంది. కొన్ని నిమిషాల తరువాత అది మళ్ళీ మామూలు స్థితికి వచ్చేస్తుంది

పైన చెప్పిన ఖగోళ పరిశీలక కేంద్రంలో నక్షత్ర భౌతిక శాస్త్రశాఖ అధిపతి వ్లాదిమిర్ కిరోనోవ్ చెప్పిన దానినిబట్టి, నక్షత్రాలలో సంభవించే యీ ప్రజ్వలనం క్రమానుసారముగా జరుగుతూ వుంటుంది. ఎంతోశ్రమపడి తీసిన ఫొటోలనుబట్టి యీవిషయము తెలుసుకొనబడింది. ఆ ఫొటోలను తీయడము కోసము, ఆ దూరదర్శినికి అధునిక ఎలెక్ట్రానిక్ పద్ధతులలో పని చేసే ప్రత్యేక వర్ణపట లచ్ఛాయాగ్రాహక సాధనం అమర్చబడింది. దాని సహాయముతోతీసిన ఫొటోలనుశాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు. వాటినిబట్టి, యీ మండే తారలలో జరిగే భౌతిక క్రమ విధానాల రహస్యం ఏమిటో తెలుసుకొన గలుగుతామని ఖగోళ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

....

పౌరవిమానయాన ఉద్యోగుల ప్రదర్శనలు

బుడాపెస్టు, ఫిబ్రవరి 6

(యు పి.యస్) మీనంబాకం విమానాశ్రయానికి 7మైళ్ళదూరంలో వున్న పొరూర్ వైర్లెస్‌స్టేషన్‌లోనూ అడయార్‌కు 7మైళ్ళదూరంలో ఉన్న వెల్లిచెర్లి దివి ఒనిస్టేషన్‌లోనూ గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగులు తాగు నీటి సౌకర్యాలు తదితర సౌకర్యాలు లేక అవస్థల్ని పడుతున్నారని తెలుస్తున్నది.

కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్స్‌కు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని పై అధికారులు నిర్లక్ష్యం చేయటము వలన ఆయా కేంద్రాల్లోని పౌరవిమానయాన శాఖోద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కారణముగా ఆ మధ్య జరిగిన సివిల్ యేవియేషన్ శాఖ ఉద్యోగులయూనియన్ జనరల్ బాడీ మీటింగ్‌లో కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ కార్యాలయముందు శాంతియుతమైన వ్యతిరేక ప్రదర్శనలు చేయటానికి నిర్ణయము జరిగిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రధాన పరిశ్రమలలో పైపులైన క్లిష్టనిర్మాణంలో వీలుగా గుండ్రటి వంపులద్వారా కూడా ప్రసారంకాగల పాముమోస్తరు హెలికల్ కెమెరా ఇది. ఇందులోఉన్న యువతిచేతిలో ఈ కొత్తరకం కెమెరా ఉన్నది. ఆమె ఫొటోమీద దిగువ ప్రసారమైతీరుగా కనిపిస్తుంది.

ఐదు చిత్రాలకు రాష్ట్రం సబ్సిడీలు మంజూరు

హైదరాబాద్, ఫిబ్ర 6

రాష్ట్రంలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలనేఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుజరుపుతున్న పథకాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని స్టూడియోలలో తయారయిన ప్రతిఒక్కచిత్రానికి రూ. 50 వేల సబ్సిడీ యివ్వాలన్న పథకం ప్రకారం ఈ దిగువ ఐదు చిత్రాలకు రాష్ట్రప్రభుత్వం సబ్సిడీలు మంజూరు చేసింది.

అశోక్ మూవీస్ వారి "సుమంగళి" పద్మశ్రీ పిక్చర్స్‌వారి 'మురళీకృష్ణ" జగపతి పిక్చర్స్‌వారి "ఆప్తమిత్రులు", అన్నపూర్ణ పిక్చర్స్‌వారి "డాక్టర్ చక్రవర్తి". బాబూమూవీస్ వారి "మూగమనసులు" త్వరలోనే ఈ సబ్సిడీ డబ్బును నిర్మాతలకు అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయి;

నగరములోనేడు

దివ్యజీవన సంఘం సికింద్రాబాద్ ప్రధాన ఆవరణలోని సరస్వతి నేటి సాయంత్రం 6 గంటలకు శ్రీ టి.వేణుగోపాలరెడ్డి ఇంటిపద్ద పెయింట్ జాన్ చర్చికి ఎదురుగా మారేడ్‌పల్లిలో సంకీర్తన చేస్తారు.

హంగెరి టర్కీలలో భారత రాయబారులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

అల్జీరియాలోని ఇండియన్ హైకమిషనర్ జగదీశ్ చంద్రా కాకారే బుడాపెస్టులో భారత రాయబారిగా నియమితులయినారు. ఇతనివరకు బుడాపెస్టులో యస్. వి పటేలు భారత రాయబారిగా ఉన్నారు ప్రస్తుతము బగ్దాద్‌లో భారత రాయబారిగా ఉన్న సాదత్ అలీఖాన్ టర్కీలో రాయబారిగా నియమితులయినారు.

ప్రతి సన్నివేశం ఒక చింత, ప్రతి నృత్యం ఒక వినోదం....ప్రతిఘట్టం ఒకచింత కలిగించే
అసమాన అపరాధ పరిశోధక చిత్రం.

గౌరి ప్రొడక్షన్స్.

లోగుట్టు పెరుమాళ్లు కెరుక (తెలుగు)

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్ నిర్వహణ: యస్. భావనారాయణ

నిర్మాత: వై. వి. రావు సంగీతం: కోదండపాణి

తా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.



అశోక్ అలంకార్ మార్కండేయ

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

అధునాతన నృత్యాలు సాహస కృత్యాలుగల చిత్రం.

సువర్ణా ఫిల్మ్స్:

ఆటబొమ్మలు

(తెలుగు)

తా: ఎస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దర్శకత్వం: జి. విశ్వనాథం సంగీతం: కోదండపాణి

దీపక్ * నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు రాజరాజేశ్వరి - వరంగల్ -ఎస్. ఎస్. ఎ పి. రిలీజ్

11-2-66 శుక్రవారం మ॥ 12-00 గం.

గొప్ప ప్రారంభం

ప్లానులు జనసమ్మర్దంగా వున్నవి నిరాశపెడక వెంటనే పొందండి.
వౌచర్‌చే కూర్చబడిన ప్రాణమైన సంగీత బాణీలువిని ఆనందించండి....

ఎస్. ఎస్. బి. ఫిల్మ్స్:

సాజ్ ఔర్ ఆవాజ్

(ఈస్ట్‌మన్ కలర్)

తా॥ జాయ్‌ముఖర్జీ, సైరాబాను.
కన్హయ్యలాల్, నరంజన్ శర్మ, సింధు, అనితాసేన్, గీలామిశ్ర, సబితా ఛటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ సంగీతం: నౌషాద్

పాటలు: ఖుమార్ బారాబన్‌కవి

రాయల్ హైదరాబాదు ఆషా హైదరాబాదు